ప్రజాశక్తి

సోమవారం 18 నవంబర్ 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

వేరుకుళ్లు తెలుగు సోకిన మిరప తోట

తెగుళ్లు సోకి.. దిగుబడి తగ్గి

- వేరుకుళ్లు తెగులుతో ఎండుతున్న మిర్చి మొక్కలు
- రైతుల కంట కన్నీరు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మిర్చి రైతులకు ఈఏడాడి అడుగడుగునా కన్నీటి కష్టాలు ఎదురవుతున్నాయి. నియోజక వర్గంలోని యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, పెద్దారవీడు, పెద్దదోర్నాల మండలాల్లో 18,590 ఎకరాల్లో మిరప తోటలు సాగు చేశారు. ఎకరానికి రూ. 70 వేల నుంచి రూ. లక్ష వరకూ పెట్టుబడులు పెట్టారు. తోటలను కంటికి రెప్పలా కాపాడు కున్నారు. ఇటీవల తుఫాను ప్రభావంతో కురిసిన వర్షానికి మిరప పొలాల్లోకి నీరు చేరింది. దీంతో మిర్చి తోటలు ఉరకలెత్తాయి. కాయలు, పూత, పిందె నేలరాలాయి. మొక్కలన్నీ పసుపు రంగులోకి మారాయి. చాలా చోట్ల చని పోతున్నాయి. వేరుకుళ్లు తెగులు సోకింది. ఫలితంగా రైతులకు నష్టాన్ని మిగిల్చింది.

వేరుకుళ్లు తెగులుతో ఎండుతున్న తోటలు..

తుఫాన్ ప్రభావంతో నీరు చేరడంతో సుమార ఐదు వేల ఎకరాల్లోని మిరప తోటలు ఉరకలెత్తాయి. వేరుకుళ్లు తెగులు ఆశించి మొక్కలుఎండిపోతున్నాయి. రైతులు భారానికి మించి పెట్టుబడి పెట్టారు. అయినా 2లో

రహదారులు ఛిద్రం

- 80 శాతం దెబ్బతిన్న వైనం
- 2.684 కి.మి రోడ్లకు గాను 2,020 కిలోమీటర్లు దెబ్బతిన్న ఆర్అండ్బి రోడ్లు
- ప్రస్తుతం మూడొంతుల రహదారులకే మరమ్మతులు
- పంచాయతీ రాజ్శాఖలో దెబ్బతిన్న రోడ్లకు రూ.373 కోట్లు అవసరం

గుంతల మయంగా మారిన రహదారి

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

జిల్లాలో ఆర్అండ్బి, పంచాయతీ రాజ్శాఖల పరిధిలోని రహదారులు 80 శాతంపైగా ఛిద్రం అయ్యాయి. వర్షాలు, ఏళ్లతరబడి మరమ్మతులు చేపట్టకపోవడంతో రోడ్లన్నీ నామరూపాల్లేకుండా పోయాయి. రాకపోకలకు వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనాలు గుల్ల అవుతున్నాయి. కార్లు మర్మతులకు గురవు తున్నాయి. మధ్యతరగతి ప్రజలే ఎక్కువగా నష్టపోతున్నారు. ప్రధాన రహదారులతోపాటు గ్రామాలకు మధ్య ఉన్న రోడ్లు కూడా ఛిద్రమయ్యాయి. దారి పొడువునా గుంటలు పడ్డాయి. వాటిల్లో తట్టమట్టికూడా పోయలేదు. ఐదేళ్లలో రోడ్లజోలికే పోలేదు. ఇరువైపులా చిల్లచెట్లు పెరి గాయి. మలుపుల్లో దగ్గరకు వచ్చేవరకూ ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదు. జిల్లా అంతటా రహ దారులకు ఇరువైపులా చిల్లచెట్లు పెరిగాయి. ఒంగోలు నుంచి కొత్తపట్నం వెళ్లే డబుల్ రోడ్డుకు ఇరువైపులా చెట్లు పెరిగాయి. డివైడర్లోనూ చెట్లు పెరిగాయంటే నిర్వహణ ఎలా ఉందో చెప్పలేం. ఇటీవలే విస్తరించిన చీమకుర్తి–గంగవరం రోడ్డులోనూ చిల్లచెట్లు పెరిగాయి. చీమకుర్తి వద్ద క్వారీల మధ్య రహదారిపై పెద్దపెద్దగోతులే పడ్డాయి. వర్షాలకు గుంతల్లో నీరు నిలిచి రోడ్డు చెరువుగా మారుతోంది. గుంతలోపడి వాహనాల ఇంజన్లు దెబ్బతింటున్నాయి. అన్ని నియోజకవర్గ కేంద్రాల్లోనూ ఇదే పరిస్థితి. నియోజవకర్గ కేంద్రం నుంచి మండలాలకు వెళ్లే రోడ్లన్నీ ఇలాగే ఉన్నాయి. మంత్రులు, ఎమ్మెల్యేలూ నిత్యం ఇదే రోడ్లపై రాకపోకాలు సాగిస త్నున్నారు. వాటికి మరమ్మతులు చేయించాలనే ఆలోచన వారిలో కనిపించడం లేదు. ఇపుడు తాత్కాలిక మరమ్మతుల కార్యక్రమం మొదలైంది. అది కూడా వేగంగా కనిపించడం లేదు. నిధులదే పెద్ద సమస్య. అన్ని రోడ్లకు ఓ లేయర్ తారు వేయాల్సి ఉంది. అందుకు కోట్లాది రూపాయలు కావాలి. నిధులు లేనందున కేవలం గుంటలు పూడ్చే కార్యక్ర మాలు సాగుతున్నాయి. జిల్లాలో ఆర్అండ్బి పరిధిలో 8 నియోజక వర్గాల్లో 2,684 కిలోమీటర్ల రహదారులు ఉన్నాయి. అందులో 2,020 కిలోమీటర్లు దెబ్బతిన్నట్లుగా గుర్తిం చారు. ప్రస్తుతం 1,453 కిలోమీటర్లు 2లో

మృత్యు ట్యాంకర్

ఘటనా స్థలంలో మృతిచెందిన రేష్మంత్

- స్కూటీని ఢీకొన్న వైనం
- ముగ్గురు విద్యార్థులు దుర్మరణం
- కొప్పోలు వద్ద ఘటన

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

నీళ్ల ట్యాంకర్ రూపంలో మృత్యువు దూసుకొచ్చింది.స్కూటీని ఢీకొడంతో ముగ్గురు విద్యార్థులు మృత్యువాత పడ్డారు. ఈ ఘటన ఒంగోలు నగర పరిధిలోని కొప్పోలు గ్రామంలోని ఆంజనేయ స్వామి గుడి వద్ద ఆదివారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో కొప్పోలు న్యూ అంబేద్కర్ నగర్కు చెందిన కన్నెధారి రేష్మంత్(16), వడ్డే వికాస్(13), అతని తమ్ముడు వడ్డే అశ్వినీకుమార్ (9) అలియాస్ విశాల్ మృతిచెందాడు. పోలీసులు స్థానికుల వివరాల ప్రకారం.. మృతులు ముగ్గురు ఓ శుభ కార్యం పాల్గొనేందుకు ఒంగోలు వెళ్లి కొత్తదుస్తులు కొనుగోలు చేసి స్కూటీపై ఇంటికి వస్తున్నారు. ఘటనా స్థలం వద్దకు వచ్చేసరికి ట్యాంకర్ ఢీకొంది. దీంతో రేష్మంత్ అక్కడిక్కడే మృతిచెందాడు. అన్నదమ్ములు వికాస్, అశ్వనీ కుమార్ తీవ్రంగా గాయ పడ్డారు. స్థానికులు క్షతగాత్రులను హాస్పిటల్కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ వారు మృతిచెందారు. మృతులు రేష్మంత్ ఇంటర్, వడ్డే వికాస్ 8వ తరగతి, వడ్డే అశ్వినీకుమార్ 4వ తరగతి చదువుతున్నాడు. రేష్మంత్ తండ్రి ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ వాటర్ వర్క్స్లో పనిచేస్తున్నారు. వడ్డే వికాష్, అశ్వినీకుమార్ తండ్రి ఇటీవల చనిపోయాడు. తల్లి తమ ఇద్దరు పిల్లలను చదవించుకుంటూ జీవనం సాగిస్తుంది. చేతి కందివస్తారనుకున్న ఇద్దరు పిల్లలు ప్రమాదంలో చనిపోవడంతో ఆమె కన్నీరు మున్నీరుగా విలపించింది. ఘటనా స్థలాన్ని ఒంగోలు డిఎస్పి ఆర్.శ్రీనివాసరావు పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఒంగోలు తాలూకా పోలీసు స్టేషన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రేష్మంత్ (ఫైల్)

వడ్డే వికాష్ ఫైల్



అశ్వనీ కుమార్(ఫైల్)

బాధిత కుటుంబాలకు ఎక్స్గ్రేషియా ప్రకటించాలి

దళిత నేత నీలం నాగేంద్రరావు డిమాండ్

రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ముగ్గురు దళిత విద్యార్థులకు ఒక్కొరికి రూ. 10 లక్షల చొప్పున ఎక్స్గ్రేషియా ప్రకటించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. ఒంగోలు ప్రభుత్వ వైద్యశాల మార్చురీలో 2లో

మాట్లాడుతున్న రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వలేటి కృష్ణయ్య

రైతుల సమస్యలపై

26న కలెక్టరేట్ల వద్ద ధర్నా

- వ్యవసాయంలో కార్పోరేట్ విధానాలు మానుకోవాలి
- రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వలేటి కృష్ణయ్య

ప్రజాశక్తి - ఇంకొల్లు

వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవడానికి, రైతులను రక్షించుకోవటానికి సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు ఈనెల 26న కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వలేటి కష్ణయ్య తెలిపారు. మండలంలోని గంగవరంలోని మంచాల వెంకట రామయ్య, రంగమ్మ కల్యాణ మండపంలో రైతు సంఘం సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల్లో భాగంగా వ్యవసాయం నష్టాల పాలవుతుందన్నారు. ప్రభుత్వ రంగాన్ని ప్రైవేట్ కంపెనీలకు దారదత్తం చేస్తున్నారని ఆరోపించారు. వ్యవసాయాన్ని కార్పోరేట్ కంపెనీలకు అప్పగించేందుకు పాలకులు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వివరించారు. అందులో భాగంగానే రైతులకు భూములు దూరం చేసేందుకు, పండిన పంటలకు గిట్టుబాటు ధరలు రాకుండా చేస్తున్నారని ఆరోపించారు. రైతులు 2లో

రహదారులు ఛిద్రం

(మొదటిపేజీ తరువాయి)

మరమ్మతులు చేపట్టేందుకు 100 పనులు మంజూరు చేశారు. ఇందుకోసం రూ.13.76 కోట్లు మంజూరయ్యాయి. ఇంకా 566 కిలోమీటర్ల రహదారులకు మరమ్మతులు మిగిలిపోయాయి. ఇందుకుగానూ రూ.1 1.40 కోట్లు అవసరమని అంచనా వేశారు. వీటిని రెండో దశలో చేపట్టాల్సి ఉంది. ఇక పంచాయతీరాజ్‌పరిధిలో గ్రామీణ రహ దారులూ పూర్తిగా దెబ్బతిన్నాయి. అధికారులు మాత్రం 60 శాతం దెబ్బతిన్నట్లు అంచనా వేశారు. జిల్లాలో పంచాయతీరాజ్‌శాఖ పరిధిలో 1,960 రోడ్లు ఉన్నాయి. వీటి పొడవు 5554.24 కిలో మీటర్లు. ఇందులో 1360.12 కిలోమీటర్లు పొడువున రహదారులు దెబ్బతిన్నట్లు తేల్చారు. 459 రోడ్లను మరమ్మతులకు ప్రతిపాదించారు. ఇందుకోసం రూ.373.68 కోట్లు నిధులు అవసరమని అంచనా వేశారు. నివేదికలను ప్రభుత్వానికి పంపారు. రహదారులకు పూర్తి స్థాయిలో మరమ్మతులు చేపట్టాలి. తాత్కాలిక మరమ్మతులతో ఉపయోగం లేదు. గుంతల్లో నాలుగురాళ్లు. మట్టిపోస్తే ప్రయోజనం లేదు. మళ్లీ నాలుగురోజులకు అదేతీరున గుంతలు కనిపిస్తాయి. నిధులు ఆవిరవుతాయి. ముఖ్యమైన రహదారులకైనా ఓలేయర్ తారు వేయాలి. ఈపనులు యుద్ధప్రాతిపదికన జరగాలంటే నిధులు కావాలి. ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో జిల్లాలో రహదారుల పరిస్థితిపై సభలో ప్రస్తావించి నిధులు తెచ్చుకునే యత్నం పాలకపక్ష ప్రజాప్రతినిధులు తమ కర్తవ్యంగా భావించాలి.

తెగుళ్లు సోకి.. దిగుబడి తగ్గి..

(మొదటిపేజీ తరువాయి)

ఆశ చావక రసాయనిక పురుగు మందులు, రసాయన ఎరువులు వినియోగిస్తున్నారు. అయినప్పటికీ మార్పు రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉరక దెబ్బతో ఇక్కట్లు

వర్షాలు ప్రారంభానికి ముందు బెట్టకు వచ్చిన మిర్చి పంటకు నీరు కట్టిన పొలాల్లోని మొక్కలు ఉరక దెబ్బకు ఎక్కువగా గురయ్యాయి. మిర్చి మొక్కలు రంగు ఎర్రగా మారి పూర్తి ఎదుగుదల ఆగిపోయింది. కొన్ని మొక్కలు ఎండిపోయాయి. వేరు కుళ్ళుడు, వేరుపురుగు ఆశించి ఎక్కువ మొక్కలు ఎండిపోయాయి. ఎండిపోయిన మొక్కల స్థానంలో తిరిగి మిరప మొక్కలను నాటుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

తొలి కోత దశలోనే తోట ఎండింది

మూడావత్ రెడ్డి నాయక్, రైతు, పిల్లికుంట తండా

మూడున్నర ఎకరాల్లో మిరప సాగు చేశా. పంట కాపుకు వచ్చేసరికి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పొలంలో నీరు నిలిచింది. దీంతో తెగుళ్లు చుట్టుముట్టాయి. తేమ శాతం అధికమవడంతో వేరుకుళ్ల తెగులు ఆశించి పంట అంతా ఎండిపోయింది. రూ. మూడు లక్షల మేర పెట్టుబడి పెట్టా. ప్రస్తుతం చెట్లకు ఉన్న అరకొర కాయలు మాత్రమే ఉన్నాయి. మరో కాపు వస్తుందన్న నమ్మకం కూడా లేదు.

తుఫాను కొంప ముంచింది

తోలక చిన్న రాజయ్య, రైతు, గొల్లపల్లి

మూడు ఎకరాల్లో మిర్చి సాగు చేశా. ముమ్మరంగా కాపు దశకు వచ్చిన వేళ తుఫాను ప్రభావంతో కురిసిన వర్షానికి తోటలో నీరు నిలిచింది. దీంతో వేరుకుళ్ల తెగులు సోకడంతో పంట నిలువునా ఎండిపోతోంది. పంట దెబ్బతినడంతో కోతలు వచ్చే పరిస్థితి లేదు. ఇప్పటికే రూ. 2.50 లక్షల పెట్టుబడి పెట్టాను. ఏమి చేయాలో దిక్కుతోచడం లేదు.

రైతులకు నష్ట పరిహారం అందించాలి

కైపు వెంకటేశ్వర్లు, రైతు, కొమరోలు

వేరుకుళ్ల తెగులు కారణంగా పంటలు నష్టపోయిన మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి. మిర్చి రైతులు లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి తోటలను సాగు చేశారు. కురిసిన తుఫానుతో వేలాది ఎకరాల్లో తోటలు నీట మునిగాయి. దీంతో పంట ఉరకలెత్తింది. తెగుళ్ల సోకా యి. దిగుబడి తగ్గే అవకాశం ఉంది. దీంతో పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. నష్టపోయిన మిర్చి రైతులను ఆదుకోవాలి.

రైతుల సమస్యలపై 26న కలెక్టరేట్ల వద్ద ధర్నా

(మొదటిపేజీ తరువాయి)

నష్టాలు వస్తున్నాయని వ్యవసాయం కష్టమని భూములు అమ్ముకుంటారనే దుర్మార్గమైన వ్యవసాయ విధానాలు అమలు చేస్తున్నారని అన్నారు. ఆ విధానాలకు వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చ దేశవ్యాప్తంగా ఆందోళనకు పిలుపు ఇచ్చినట్లు తెలిపారు. ఈ పరిస్థితుల్లో రైతులందరూ ఐక్యమై భూములు కాపాడు కునేందుకు పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. ఈ నెల 15 నుంచి ప్రజల్లో విస్తతంగా ప్రచారం నిర్వహించాలని కోరారు. ఈనెల 26న అన్ని కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహించాలన్నారు. కార్మిక, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న ధరల భారాలకు వ్యతిరేకంగా, కార్మిక హక్కులు హరించే చట్టాలకు వ్యతిరేకంగా కష్టజీవులంతా ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు కందిమళ్ల రామకోటేశ్వరరావు, కార్యదర్శి తలపనేని రామారావు, గోవిందరెడ్డి, శ్రీనివాసరెడ్డి, మాదాల అంజయ్య, చిన్నగంజాం, మార్టూరు, ఇంకొల్లు, పంగు లూరు మండలాలకు చెందిన రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

జూదరుల అరెస్టు

ప్రజాశక్తి-పొదిలి: మండలంలోని ఏలూరు, సల్లూరు గ్రామాల పరిధిలో పేకాట ఆడుతున్న శిబిరంపై ఆదివారం పోలీసులు దాడి చేసి 10 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి భారీగా నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వేమన తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఈ శిబిరంపై దాడి చేసినట్లు తెలిపారు. రూ.3.50,500 నగదును, 10 మోటారు బైక్‌లను స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులను సోమవారం కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు.

మృత్యు ట్యాంకర్

(మొదటిపేజీ తరువాయి)

విద్యార్థుల మృతదేహాలను ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, 10వ డివిజన్ కార్పొరేటర్ బెంగళూరు నరసయ్య, దళిత నాయకులు గంట సుబ్బారావు, దారా అంజయ్య, దేవరపల్లి రమణయ్యతో కలిసి పరిశీలించారు. మతుల బంధువులను నీలం నాగేంద్రరావు పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి రోడ్డు ప్రమాదంలో మరణించిన ఈ ముగ్గురు విద్యార్థుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కోరారు.

రేపు ఇందిరాగాంధీ 107వ జయంతి

ప్రజాశక్తి-పొదిలి

మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 107వ జయంతి కార్యక్రమాలను ప్రకాశం జిల్లాలోని అన్ని అసెంబ్లీ కేంద్రాల్లో ఘనంగా నిర్వహించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా కాంగ్రెస్ పార్టీ శ్రేణులను కోరారు. ఇందిరా గాంధీ 107వ జయంతి పురస్కరించుకొని దేశవ్యాప్తంగా జాతీయ సమైక్యత దినోత్సవంగా నవంబర్ 19వ తేదీన ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల కేంద్రాల్లో పెద్దఎత్తున నిర్వహించాలని సైదా కోరారు.

వన భోజనాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జనార్దన్

వనభోజనాల్లో ఎమ్మెల్యే జనార్దన్

ప్రజాశక్తి-ఒంగోలు

ఒంగోలు నగరంలో డి6 కన్వెన్షన్ హాల్లో ఆదివారం జిల్లా కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కాపు వన భోజనాల కార్యక్రమానికి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ హాజరయ్యారు. ఆయనతో పాటు జనసేన నాయకులు, రవిశంకర్ గ్రూప్ అధినేత కంది రవిశంకర్, పేస్ కళాశాల ఛైర్మన్ మద్దిశెట్టి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 161/2024

దర్శి గురప్ప ..వాది

వర్సస్

షేక్ ఖాదర్ వలి ..ప్రతివాది

To

ప్రతివాది చిరునామా

షేక్ ఖాదర్ వలి తండ్రి ఖాదర్ వలి,
వయస్సు 40 సంవత్సరాలు,ముస్లిం,
వ్యాపారం, నివాసం: హనుమంతరాయుని పల్లి,
కొమరోలు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో దావా ప్లయింట్ పరిహారం కోరుచూ వాది దావాను దాఖలు చేసినందున, పై దావాలో నీవు కోర్టుకు హాజరై నీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 20-11-2024 వ తేదీ యున్నది. నీవు వాయిదా రోజు ఉదయం 10.30 నిమిషాలకి నీవు స్వయంగా గాని, లేదా నీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీపరోక్షమందు దావా విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 17-11-2024 **ఇట్లు**

శ్రీ తురగా ఈశ్వర అంజనీకుమార్,
శ్రీ బి.డి గిరి.
వాది తరపు అడ్వకేట్స్,
గిద్దలూరు.

మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.పి.నెం: 10/2024

ఇన్

ఓ.ఎస్.నెం: 7/2021

బెల్లంకొండ విజయలక్ష్మి ...డి.హెచ్.ఆర్/ప్లెయింటిఫ్

వర్సెస్

మంచికంటి శ్రీనివాసరావు..... జె.డి.ఆర్/డిఫెండెంట్

టు,
మంచికంటి శ్రీనివాసరావు
తండ్రి: సుబ్బరాయుడు, వయసు: 67 సం॥
హిందూ, బంగారం వ్యాపారం, శ్రీపద్మావతి,
జ్యువెలరీస్,డోర్ నెం: 6-41, నక్కా వారి వీధి,
బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా.

పైన తెలిపిన దావా నెంబరులో కోర్టు వారు మీకు నోటీసులు పంపించి ఉన్నారు. కోర్టు వారు పంపిన నోటీసులు మీరు తీసుకోనందున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియుజేయుట ఏమనగా తేదీ: 19-11-2024న వాయిదా వేయడమైనది. ఆ రోజు ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా లేదా మీ తరపు వకీలు ద్వారా పై కోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున కేసు విచారించబడునని ఖండితముగా తెలియజేయడ మైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

ఇట్లు
నామా సుబ్బారావు,
అడ్వకేట్, మార్కాపురం
సెల్: 9441067352.

ప్రకాశం జిల్లా వినియోగదారుల కమిషన్ వారి కోర్టులో

CC No : 76/2023

నలమోతు జనార్ధనరావు వగైయిరా ... కంప్లయిట్స్

వర్సెస్

దాచర్ల విజయలక్ష్మి వగైయిరా ..ఆపోజిట్ పార్టీలు

To

3.దాచర్ల వెంకట రవితేజ S/o శ్రీనివాసరావు
4.దాచర్ల నాగదుర్గ D/o శ్రీనివాస రావు
5. దాచర్ల సాయి జస్వంత్ S/o శ్రీనివాసరావు
అందరినివాసం దాచర్ల అపార్ట్ మెంట్,
D.No : 8-525, పండరీపురం ఒంగోలు.

మీ వగయిరాల పై కంప్లయిట్స్ కొన్ని పరిహారములు కొరకు కంప్లయిట్ దాఖలు చేయగా మీరు నోటీసులు తీసుకోనందున పేపర్ ప్రకటన ద్వారా జారీ చేయుటకు గాను తేదీ 26-11-2024 ది కి వాయిదా వేసినారు వాయిదా రోజున ఉదయం 10.30 గంటలకు పైకోర్టులో స్వయంగా గాని అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది లేనియెడల మీ పరోక్షముందు తీర్మానించబడునని తెలియడమైనది

// కోర్టు వారి అనుమతిన //

ఇట్లు
కరణం వాసుదేవరావు
కంప్లయిట్స్ తరపు న్యాయవాది
జిల్లా కోర్టు ఎదురు, ఒంగోలు

ప్రకటన

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు,
అద్దంకి

I.A. No: 788/2024

IN

O.S.No: 10/2011

Between:

వేజెండ్ల అనసూయమ్మ ... పిటిషనర్/ వాది

And

తాటి రామచంద్రరావు మరియు 17 మంది
...రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

To

వేజెండ్ల బాబురావు (17 th రెస్పాండెంట్)
S/o లేటు సుబ్బారావు, బెజవాడవారిపాలెం
(గ్రామం), లింగంగుంట పోస్ట్, మద్దిపాడు
(మండలం), ప్రకాశం (జిల్లా)

పై నంబరు పిటిషనరు మీకు ఎన్నిసార్లు పిటిషన్ నోటీసులు పంపినను తీసుకోకుండా ఇబ్బంది కలుగ చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు పిటిషన్ నోటీసులు జారీ అగునట్లుగా పై కోర్టు వారు ఉత్తర్వులు దయచేసినారు. మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల తేది:22-11-2024న ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పై కోర్టులో మీరు గానీ, మీ తరపు వకీలు గాని హాజరై తెలుపుకొన వలయును. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించ బడునని తెలుసుకొనేది.

వాయిదా తేది : 22-11-2024

అద్దంకి **ఇట్లు**
తేది :17-11-2024 **నాదెండ్ల హరిబాబు**
పిటిషనర్ తరపు న్యాయవాది,
అద్దంకి

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No :156/2024

ముడియం రవికుమార్ రెడ్డి ..వాది

యెదరి

ముడియం సుబ్బారెడ్డి
అలియాస్ వెంకట సుబ్బారెడ్డి మరియొకరు
..ప్రతివాదులు

టు,

ప్రతివాదుల చిరునామా

1) ముడియం సుబ్బారెడ్డి
అలియాస్ వెంకట సుబ్బారెడ్డి
తండ్రి వెంకటరెడ్డి, నరవ గ్రామం,
గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.
2) ముడియం గీతాలక్ష్మి భర్త సకిలి చెన్నారెడ్డి,
నరవ గ్రామం,గిద్దలూరు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో మీపై దావా పరిహారం కొరకు దావా దాఖలు చేసి యున్నందున, మీకు సమను నిమిత్తము 21-11-2024 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ:21-11-2024 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 21-11-2024

ఇట్లు
కాకునూరి హిమశేఖరరెడ్డి,
వాది పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No: 539/2023

షేక్ హుసేన్ బీ భర్త షేక్ ఖాజా వలి చనిపోయారు
వారి వారసులు 1 నుండి 4
షేక్ ఖాజా వాలి మరియు ఇతరులు .. వాదులు

వర్సస్

బంగారు కనక రత్నచారి ..ప్రతివాది

టు,

ప్రతివాది చిరునామా

(ప్రతివాది) బంగారు కనక రత్నచారి
తండ్రి విశ్వరుపా చారి,
వయసు సుమారు 27 సంవత్సరాలు,
హిందూ, ప్రైవేటు ఎంప్లాయ్,
నివాసి హౌస్ నెర్ 5-12-118/54బి,
షాజ్ నగర్, గిద్దలూరు టౌన్, పోస్టు
మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది దావా ప్లైంటు పరిహారం రాగోరి మీ పై గిద్దలూరు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 18 తేదీ నవంబర్ నెల 2024 సం: లో ఉన్నది. మీరు ఆ వాయిదా రోజు ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేని చో మీ పరోక్షమునందు దావా విమర్శించి తీర్మానించ బడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 17-11-2024 **ఇట్లు**

శ్రీ షేక్ యాసిన్ బాషా,
వాదుల తరుపు అడ్వకేట్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం. 9346513649

దోర్నాలలోని ప్రభుత్వ వైద్యశాల

సిరంజిలు లేక రోగుల అగచాట్లు

రెండు నెలలుగా ఇదే పరిస్థితి.. పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాలలోని ప్రభుత్వ వైద్యశాలలో షుగర్ రోగులకు, కుక్క, కోతి కాటుకు గురైన వారికి వ్యాక్సిన్‌లు వేసేందుకు అవసరమైన సిరంజిలు లేక రోగులు అగచాట్లు పడుతున్నారు. ఈ ఇబ్బందులు గత రెండు నెలలుగా తప్పడం లేదని రోగులు వాపోతున్నారు. రూ. కోట్ల వ్యయంతో ప్రభుత్వ వైద్యశాలను నిర్మించినప్పటికీ కనీసం సిరంజిలు అందుబాటులో లేకపోవడం పట్ల రోగులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వ్యాక్సిన్‌లు వేయించుకోవాలంటే బయట మెడికల్ షాపులకు వెళ్లి అధిక ధరలకు సిరంజిలు కొనుగోలు చేయాల్సి వస్తుందని ఆరోపిస్తున్నారు. అధికారులకు ఎన్నిసార్లు తెలిపినా ప్రయోజనం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ చూపి ప్రభుత్వ వైద్యశాలలో సిరంజిలు ఏర్పాటు చేయాలని రోగులు కోరుతున్నారు.

వెంకటేశ్వర్లును పరామర్శిస్తున్న మంత్రి స్వామి

టిడిపి సీనియర్ నాయకుడు మలినేని వెంకటేశ్వర్లుకు

మంత్రి స్వామి పరామర్శ

ప్రజాశక్తి-పొన్నలూరు

మండలంలోని వెంకుపాలెం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు మలినేని వెంకటేశ్వర్లును ఆదివారం మంత్రి స్వామి పరామర్శించారు. ఆరోగ్య వివరాలు గురించి తెలుసుకున్నారు. ఈయన వెంట మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు అనుముల సాంబశివరావు, మండల ఉపాధ్యక్షులు తాడికొండ మహేంద్ర, మండవ ప్రసాదు, మండవ మురళి, కర్ణ కోటిరెడ్డి పాల్గొన్నారు.

విజృంభిస్తున్న విషజ్వరాలు

- వైద్యశాలకు క్యూ కడుతున్న రోగులు
- దోమల బెడదతో కంభం, కందులాపురం ప్రజల ఇబ్బందులు

ప్రజాశక్తి-కంభం రూరల్

కంభం, కందులాపురం గ్రామాల్లో విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. ప్రతి ఇంటిలో ఇకరిద్దరు జ్వరాల బారిన పడటంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. కంభం ప్రభుత్వ వైద్యశాలలో వచ్చే రోగులలో నూటికి 70 మంది జ్వరాల బారిన పడిన వారే ఉన్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

అధ్వానంగా పారిశుధ్యం..

ఈ రెండు గ్రామాల్లో మురుగు నీరు పారే సౌకర్యం లేక

నివాసాల మధ్యలో చెత్తకుప్పలు

కంభం చెరువు సప్లయి ఛానెల్‌లో నిలిచిన మురుగు

ఎక్కడికక్కడే మురుగు నిలిచింది. ఇళ్ల నుంచి వచ్చే వ్యర్థాలు, వర్షపు నీటిని కంభం చెరువు సప్లై ఛానల్‌కు వదిలేస్తుంటారు. కంభం చెరువు సప్లై ఛానల్ స్థానిక కాపవీధి, సంగా వీధి, కందులా పురం పంచాయతీలోని పలు వీధుల గుండా వెళ్తుంది. ఈ కాల్వలలో పేరుకుపోయిన చెత్తాచెదారాలు ఏళ్ల తరబడిగా తొలగించక పోవడంతో ఈగలు, దోమలు విపరీతంగా వ్యాప్తి చెందుతున్నాయి. దీంతో వైరల్ జ్వరాలు ప్రబలి ప్రజలు ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. వైద్యశాలలో టైఫాయిడ్ టెస్టింగ్ కిట్లు ఐపోయి నెల దాటినా నేటికీ టెస్టింగ్ కిట్లు రాలేదని సమాచారం. ఇప్పటికైనా అధికారులు స్పందించి కంభం, కందులాపురం గ్రామాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టాలని, వైద్యశాలలో టైఫాయిడ్ టెస్టింగ్ కిట్లు ఏర్పాట్లు చేసి వైద్య సేవలు మెరుగు పర్చాలని ప్రజలు కోరుతున్నారు.

'బంగారు బాల్యం' వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-శింగరాయకొండ

బంగారు బాల్యాన్ని సంరక్షించాలని మంత్రి స్వామి అన్నారు. సాంత్వనా సేవా సమితి ఆధ్వర్యంలో బంగారు బాల్యం-బలోత్సవం గోడపత్రికను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బాలల ఉజ్వల భవిష్యత్తుకు నాంది కావాలన్నారు. విద్య ప్రతి ఒక్కరికీ చేరాలన్నారు. బంగారు బాల్యంపై ప్రత్యేకంగా చొరవ చూపి వర్క్‌షాప్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాకి అభినందనలు తెలిపారు. సాంత్వన సేవా సమితి డైరెక్టర్ రావినూతల జయకుమార్‌ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి జి.వెంకటనాయుడు, శింగరాయకొండ సిఐ సిహెచ్ హజరత్తయ్య, పంచాయతీరాజ్ అధికారులు కిషోర్, మదన్, విక్టర్‌పాల్, సుదర్శి ప్రసాద్‌రావు, సాంత్వన సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి మంత్రి అభినందనలు

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న మంత్రి డాక్టర్ స్వామి

శింగరాయకొండకు చెందిన ప్రధానోపాధ్యాయుడు అర్రిబోయిన రాంబాబుని ఆదివారం మంత్రి స్వామి అభినందించారు. ఉపాధ్యాయుడిగా విద్యార్థిని విద్యార్థులకు మంచి విద్యనందిస్తూ, పేద ప్రజల కోసం సేవా కార్యక్రమాలు చేస్తున్న రాంబాబుని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికవ్వడం అభినందనీయమన్నారు. వీరి వెంట ఉపాధ్యాయులు జాలరత్నం, అంబటి బ్రహ్మయ్య తదితరులు ఉన్నారు.

శిథిలావస్థలో సచివాలయ భవనం

భయాందోళనలో సిబ్బంది

ప్రజాశక్తి-కొండపి

కొండపి మండలంలోని కొండపి-2 సచివాలయం శిథిలావస్థకు చేరింది. దీంతో సిబ్బంది విధులు నిర్వహించటానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సచివాలయ వ్యవస్థ ఏర్పాటు అయిన తరువాత నూతన భవనం లేని కారణంగా గ్రామంలో ఖాళీగా ఉన్న పాత పాఠశాల భవనంలో విధులు నిర్వహించే విదంగా అధికారులు ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి సచివాలయంలో అన్ని శాఖ ఉద్యోగులు అక్కడే విధులు నిర్వహిస్తూ ఉన్నారు. భవనం దాదాపు 60 సంవత్సరాలు నాడు నిర్మించినది కావడంతో పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. శ్లాబు పగుళ్లు ఇచ్చి చిన్నపాటి వర్షానికి కూడా నీరు భవనంలోనికి రావడంతో సిబ్బంది విధులు నిర్వహించడానికి తీవ్ర ఆటంకం ఏర్పడుతుంది. వర్షపు నీరు భవనంలోపల చేరి చిత్తడిగా మారడంతో సిబ్బంది ఒక మూలన కూర్చుని పనులు చేసుకుంటున్నారు. నీరు నిల్వ ఉండటం వల్ల శ్లాబు నాని

శ్లాబు తడిచి కారుతున్న వర్షపునీరు

పడిపోతుందేమోనని సచివాలయం సిబ్బంది భయభ్రాంతులకు గురవుతున్నారు. లక్షలు పెట్టి గ్రామ శివారులో నిర్మించిన నూతన సచివాలయం భవనం పూర్తి అయినప్పటికీ ప్రారంభించకపోవడంతో సచివాలయ పనులు శిథిల భవనంలోనే నిర్వహించాల్సి వస్తుందని సిబ్బంది అంటున్నారు. శిథాలవస్థకు చేరిన ఈ భవనంలో కార్యాలయ విధులు ఏ విధంగా నిర్వహించాని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి నూతన భవనంలోనికి సచివాలయాన్ని మార్చాలని సిబ్బంది కోరుతున్నారు.

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్

పట్టణంలోని కోనేటి వీధిలో పేకాట స్థావరంపై ఆదివారం మార్కాపురం పట్టణ పోలీసులు ఆకస్మికంగా దాడి చేసి ఐదు మంది జూదరులను అరెస్టు చేశారు. మార్కాపురం పట్టణ ఎస్ఐ సైదుబాబు తెలిపిన వివరాల మేరకు.. పట్టణంలోని నడిబొడ్డున ఒక ఇంట్లో పేకాట జరుగుతున్నట్లు పక్కా సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై ఆకస్మిక దాడి చేశారు. ఈ దాడిలో 5 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.62,790 నగదు, 4 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బాల్య వివాహం అడ్డగింత

తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చిన అధికారులు

ప్రజాశక్తి-పుల్లలచెరువు

మండలంలోని ముటుకుల పంచాయతీలోని సింగుపల్లి గ్రామంలో అధికారులు బాల్య వివాహాన్ని అడ్డుకున్నారు. బాల్యవివాహం జరుగుతందనే సమాచారంతో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శివలక్ష్మి, ఎస్ఐ సంపత్ కుమార్, పంచాయతీ కార్యదర్శి, ఎన్జీవో సంస్థ ఎస్ఏఆర్‌డిఎస్ సంస్థ సభ్యులు ధర్మానాయక్, బాబు, గురవయ్య, అంగన్‌వాడీ కార్యకర్త సహకారంతో బాల్య వివాహాన్ని నిలుపుదల చేశారు. బాలిక తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. మండలంలో ఎవరైనా బాల్య వివాహం చేస్తే మాకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ సంపత్ కుమార్, సూపర్‌వైజర్ శివలక్ష్మి తెలిపారు.

మృతి చెందిన లక్ష్మయ్య

యువకుడు అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

యువకుడు అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటన పెద్దదోర్నాలలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. అర్ధవీడు మండలంలోని గన్నేపల్లి గ్రామానికి చెందిన పిక్కిలి లక్ష్మయ్య (27) గత ఏడు సంవత్సరాలుగా పెద్ద దోర్నాలలోని గ్రీన్ ఇండియన్ లాడ్జిలో బాడుగకు ఉంటున్నాడు. న్యూడిల్స్ పాయింట్లలలో, ట్రాక్టర్ డ్రైవర్‌గా తదితర పనులు చేస్తూ జీవనం గడుపుతున్నాడు. ఆదివారం తన గదిలోనే చేతికి సెలైన్ పెట్టి మృతి చెంది ఉన్నాడు. విషయం తెలుసుకున్న ఎస్ఐ మహేష్ సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. చుట్టు పక్కల వారిని విచారించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడికి ఎనిమిది సంవత్సరాల క్రితం వివాహం కాగా ఒక బాబు ఉన్నాడు. భార్యా, పిల్లలు సొంతూరైన గన్నెపల్లిలోనే ఉంటున్నారు.

అధికారులు స్వాధీనం చేసుకున్న బియ్యం బస్తాలు

రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి-కొమరోలు

కొమరోలు మండలం ఇస్లాంపేటలో అక్రమంగా నిల్వ ఉంచిన 25 బస్తాల రేషన్ బియ్యాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు. ఓ ఇంట్లో అక్రమంగా రేషన్ బియ్యాన్ని నిల్వ ఉంచారన్న సమాచారంతో తహశీల్దార్ భాగ్యలక్ష్మి, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ స్వాతి తనిఖీలు నిర్వహించి రేషన్ బియ్యాన్ని సీజ్ చేశారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

వీరభద్రాపురంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని నుంచి 16 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సిఐ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం విక్రయించినా, కలిగి ఉన్నా శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు.

నారా రామ్మూర్తినాయుడుకు నివాళులర్పిస్తున్న దృశ్యం

నారా రామ్మూర్తి నాయుడుకు నివాళి

ప్రజాశక్తి-పుల్లలచెరువు

యర్రగొండపాలెం నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు ఆదేశాలతో పుల్లలచెరువులో స్థానిక ఎన్టీఆర్ సెంటర్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరులు స్వర్గీయ నారా రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పయ్యావుల ప్రసాద్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన నాగరాజు

నాగరాజుకు బంగారు పతకం

ప్రజాశక్తి - చీరాల

పట్టణంలోని రెండోపట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో ఎస్‌బి హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న సిహెచ్ నాగరాజు అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో షాట్ పుట్ 40ప్లస్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించారు. ఈ ఏడాది జులై నెలలో హైదరాబాద్‌లో జరిగిన జాతీయ స్థాయి క్రీడల్లో నాగరాజు పాల్గొనగా గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించి అంతర్జాతీయ క్రీడల్లో పాల్గొనేందుకు ఎంపిక అయ్యారు. పశ్చిమ బెంగాల్‌లోని న్యూ కూచ్ బీహార్ స్టేడియంలో ఈ నెల 15 నుండి 17 వరకు జరిగిన పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించటంతో పాటు జావిలిన్ త్రోలో సిల్వర్ మెడల్ సాధించారు. అంతర్జాతీయ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ గర్వించేలా ప్రతిభ కనపర్చిన నాగరాజుకు ఉన్నత అధికారులు, శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు.

వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ రమేష్ తదితరులు

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - ఇంకొల్లు

మండలంలోని గంగవరంలోని మంచాల వెంకట రామయ్య, వెంకట రంగమ్మ విజ్ఞాన, వైద్య, విద్యా కళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహించిన వైద్యశిభిరంలో 200 మందికి ఉచితంగా బిపి, షుగర్ వ్యాధి పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ మంచాల రమేష్ బాబు, ఇంకొల్లు చెందిన డాక్టర్ సాంబశివరావు ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. డాక్టర్ బోడుంపూడి ప్రకాశరావు, సీతారామము జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు సురేంద్ర కుమార్, మాధవి ఈ వైద్య శిబిరానికి ఆర్థిక సహాయాన్ని అందించారు. పంగులూరు గ్రామానికి చెందిన ఏసుబాబు షుగర్, రక్త పరీక్షలు టెక్నీషియన్‌గా నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు వలేటి కృష్ణయ్య, కందిమల్ల రామ కోటేశ్వరరావు, సాంబిరెడ్డి, బోడావుల విజయ, బత్తుల హనుమంతరావు, తలపనేని రామారావు పాల్గొన్నారు. పరీక్షలకు వచ్చిన రోగులకు ఉచిత భోజన వసతి కల్పించారు.

మాజీ సిఎం జగన్‌ను కలిసిన మోదుగుల బసవపున్నారెడ్డి

జగన్‌ను కలిసిన మోదుగుల

ప్రజాశక్తి - బాపట్ల

మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని మోదుగుల శ్రీరామరెడ్డి విద్యా సంస్థల అధినేత మోదుగుల బసవపున్నారెడ్డి ఆదివారం కలిశారు. బాపట్ల తాజా రాజకీయ పరిస్థితులపై జగన్‌తో మోదుగుల చర్చించినట్లు తెలుస్తోంది. రానున్న రోజుల్లో బాపట్ల నియోజకవర్గంలో వైసిపికి మెరుగైన అవకాశాలు ఉన్నాయని వివరించినట్లు తెలిసింది. ఎన్నికలయ్యాక జగన్మోహన్‌రెడ్డిని మోదుగుల రెండుసార్లు కలిసిన నేపద్యంలో రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

ఆదర్శప్రాయుడు కామ్రేడ్ మంచాల రవిబాబు

ప్రజాశక్తి - ఇంకొల్లు

చనిపోయే దశలోను కామ్రేడ్ రవిబాబు ఆదర్శ ప్రాయంగానే తన ఆలోచనలు అమలు అయ్యే విధంగా నిర్ణయాలు తీసుకున్నాడని, అతని సోదరుడు డాక్టర్ మంచాల రమేష్ బాబు అన్నారు. మూఢనమ్మకాలను వ్యతిరేకించే ధైర్యశీలని అన్నారు. క్యాన్సర్ వ్యాధి వచ్చిన తన దేహాన్ని మెడికల్ కాలేజీకి అప్పజెప్పాలని కుటుంబ సభ్యులకు తెలిపారని అన్నారు. క్యాన్సర్ ఉన్నతన దేహాన్ని మెడికల్ కాలేజీలో తీసుకుంటారో తీసుకోరు అన్న అనుమానాన్ని వ్యక్తపరిచాడు. చెల్లి శాంతకుమారి కాలేజీ వారితో మాట్లాడి దేహాన్ని తీసుకుంటారని చెప్పినప్పుడు తన ఆనందానికి చావులోనూ అవధులు లేవని తెలిపారు. మండలంలోని గంగవరంలో కామ్రేడ్ మంచాల వెంకట రామయ్య, వెంకట రంగమ్మ విద్య, వైద్య, వైజ్ఞానిక కళ్యాణ మండపంలో కామ్రేడ్ మంచాల రవిబాబు సంతాప సభకు సిపిఎం మండల కార్యదర్శి నాగండ్ల వెంకట్రావు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. సభలో సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలైన డి రమాదేవి మాట్లాడుతూ రవి బాబు జీవనం ఎందరికో ఆదర్శప్రాయం అన్నారు. రైల్వేలో ఐఆర్‌ఎస్ అధికారిగా ఉన్నతమైన ఉద్యోగంలో ఉండి కూడా తను ఏనాడు తన ఆదర్శాలు, సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పనిచేయలేదని అన్నారు. తను చనిపోయిన మనలో ఆదర్శ జీవిగానే మిగిలి ఉన్నారని అన్నారు. రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వలేటి కృష్ణయ్య మాట్లాడుతూ కాకినాడ జెఎన్‌టియు కాలేజీలో తన విద్యార్థి దశలో అనేక ఉద్యమాల్లో పాల్గొని విద్యార్థి పోరాటాల్లో రవి బాబు ముందు ఉండేవాడని అన్నారు. విద్యార్థి దశలో కొన్ని సందర్భాలలో జైలుకు పోయే పరిస్థితుల్లో కూడా నవ్వుతూ ఉంటూ ఎదుటివారిని కూడా నవ్వించే విధంగా ప్రవర్తిస్తూ తన పోరాట పటిమను కొనసాగించేవాడిని తెలిపారు. గత ఆరేళ్లుగా 'అనేక ధార' అనే సంస్థ ఏర్పాటు చేసి దాదాపు 200మంది మేధావులతో ఆర్థిక, సామాజిక, విద్య, ఉద్యోగ సమస్యలపై ధైర్యంగా చర్చించే వాడని తెలిపారు. సిపిఎం రాష్ట్ర నాయకులు వై సిద్దయ్య మాట్లాడుతూ మాజీ సర్పంచి మంచాల వెంకట్రామయ్య కమ్యూనిస్టు నాయకుడని, గ్రామ అభివృద్ధి విషయంలో కుల, మత బేధాలకు తావు లేకుండా కొనసాగే వారిని అన్నారు. వెంకటరామయ్య, ఆయన కుమారులు, కుటుంబాలతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కామ్రేడ్ రవిబాబు, రమేష్‌ను ఎప్పుడూ గ్రామ అభివృద్ధికి అందరూ ఐక్యంగా కలిసి ఉండాలనే ఆశయంతోనే ముందుకు సాగుతారని తెలిపారు. తన తోటి సహ ఉద్యోగి ప్రకాష్ మాట్లాడుతూ ఆదర్శప్రాయుడైన రవి బాబు చనిపోలేదని, ఎప్పటికీ తనతోనే ఉంటాడని అన్నారు. విశ్రాంత ఉపాధ్యాయుడు కరి కమలేశ్వరరావు మాట్లాడుతూ తాను గ్రామానికి ఎప్పుడు వచ్చిన గ్రామ అభివృ.ద్ధి గురించి చర్చించేవాడని తెలిపారు. విద్యకు, కళ్యాణ మండపం, తాడివర్తిపాలెంలో వాటర్ ప్లాంట్ నిర్మాణం ఇలా గ్రామ అభివృద్ధికి ఎన్నో ఆర్థిక సహాయలు అందించాలరని అన్నారు. అన్నదమ్ములు, తన తండ్రి వెంకట రామయ్య, తల్లి రంగమ్మ ఆశయాల కోసం పనిచేశారని అన్నారు. కాకినాడ జెఎన్‌టియు, ఖరగ్‌పూర్ ఐఐటి, అహ్మదాబాద్ ఎంఐఎంలో చదివి ఇండియన్ రైల్వేలో ఉన్నతాధికారిగా పనిచేశాడని అన్నారు. అయినప్పటికీ వ్యవసాయం, గ్రామీణ ప్రాంతాలపై మక్కువతో డిప్యూటేషన్‌పై, ఎన్‌ఐఆర్‌జెడిలో నాలుగేళ్లు హైదరాబాదులో పనిచేశారని కందిమల్ల రామకోటేశ్వరరావు, డాక్టర్ సమత, రవి సోదరీమణులు శాంత కుమారి మాట్లాడారు. ముందుగా రవి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.

రవిబాబు సంతాప సభలో మాట్లాడుతున్న డాక్టర్ రమేష్‌బాబు, వి కృష్ణయ్య, డి రమాదేవి

ప్రాథమిక పాఠశాలలను అభివృద్ధి చేయాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి - బాపట్ల

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు కోరారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య ప్రజాసంఘాల కార్యాలయంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జడ వినయ్ కుమార్ అధ్యక్షతన ఆదివారం జరిగిన యుటిఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రాథమిక పాఠశాలల బలోపేతం ద్వారానే ప్రభుత్వ ఉన్నత విద్యా రంగం అభివృద్ధి చెందుతుందని అన్నారు. రాష్ట్రంలో 12వేల పైచిలుకు ఏకోపాధ్యాయ ప్రాథమిక పాఠశాలలు ఉండటం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు, ప్రజలు సమైక్యంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వ్యవస్థను అలోపేతం చేసుకునేందుకు కృషి చేయాలని అన్నారు. అదనంగా ఒక గంట పాఠశాలలో పనిచేయటం ద్వారా పిల్లలకి నాణ్యమైన విద్య అందించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఆయా ప్రాంతాల్లోని పరిస్థితులను బట్టి ప్రాథమికోన్నత పాఠశాలల అభివృద్ధిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. అపార్ వంటి యాప్‌ల పేరుతో ఉపాధ్యాయులపై ఒత్తిడి చేయవద్దని అన్నారు. బోధన కార్యక్రమాలకు మాత్రమే ఉపాధ్యాయులను పరిమితం చేయాలని డిమాండ్ చేశారు. బదిలీల చట్టం తీసుకురావడానికి జరుగుతున్న చర్యల్ని యుటిఎఫ్ స్వాగతిస్తుందని అన్నారు. ఒక నిర్దిష్ట సమయంలోనే బదిలీలు జరపి ప్రమోషన్ల వ్యవస్థను ఒక సరైన మార్గంలో పెట్టడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. మున్సిపల్ ఉపాధ్యాయుల పిఎఫ్ ఖాతాలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వ్యక్తిగత ఖాతాలను ప్రారంభించి ఆ ఖాతాలో జమైన సొమ్ముకి జిల్లా ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఇచ్చే రకంగా వడ్డీని చెల్లించే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. మున్సిపల్ ఉపాధ్యాయుల ప్రమోషన్లలో 70శాతం ఖాళీలు ప్రమోషన్ల ద్వారా మాత్రమే నింపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలు 2025 జనవరి 5, 6, 7, 8తేదీల్లో కాకినాడ పట్టణంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మహాసభలకు ఉపాధ్యాయులు హాజరు కావాలని కోరారు. ఈ మహాసభల్లో ప్రత్యామ్నాయ విద్యా విధానంపై చర్చ జరుగనుందని తెలిపారు. యుటిఎఫ్ రాష్ట్ర ప్రచురణ విభాగం చైర్మన్ ఎం హనుమంతరావు మాట్లాడుతూ 12వ పిఆర్సి చైర్మన్‌ను తక్షణమే నియామకం చేయాలని కోరారు. 12వ పిఆర్సి అమల్లోకి వచ్చే లోపు 30శాతం ఐఆర్ ప్రకటించి అమలు చేయాలని కోరారు. గత ప్రభుత్వంలోని వివిధ రకాల ఆర్థిక బకాయిలు తక్షణమే చెల్లించాలని కోరారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు మాట్లాడుతూ నిరంతరం ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తూ ప్రభుత్వ విద్యా రంగాన్ని బలోపేతం చేస్తున్న యుటిఎఫ్ సంఘాన్ని ఉపాధ్యాయులు ఆదరించాలని కోరారు. డిసెంబర్ 1న జరగబోయే జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో యుటిఎఫ్ జిల్లా బాధ్యులు ఎస్ పాపారావు, ఎం వెంకటేశ్వరరెడ్డి, జిల్లా కార్యదర్శులు యు చెంచయ్య, కె రవిబాబు, బి వినోద్ బాబు, పి రామాంజనేయులు, కెవిఎస్‌ఎన్ కోటేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిలర్ పి సురేష్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ జె బాబురావు, ఆడిట్ కమిటీ సభ్యులు పి వలీఖాన్, ఎండి హబీబ్, పి సీతారామరాజు, మండల, పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు

కామ్రేడ్ లక్ష్మయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి - రేపల్లె

సిపిఎం సీనియర్ సభ్యులు కామ్రేడ్ అమిరినేని లక్ష్మయ్య సంతాప సభ సిపిఎం పట్టణ కమిటి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. నల్లూరిపాలెంలో అమిరినేని లక్ష్మయ్య స్వగృహం వద్ద నిర్వహించిన సంతాపసభలో పలువురు సిపిఎం నేతలు, కుటుంబ సభ్యులు పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం సీపీఎం పట్టణ కార్యదర్శి సీహెచ్ మణిలాల్ మాట్లాడుతూ నల్లూరిపాలెంలో ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నుండి సిపిఎంలో క్రమశిక్షణగా కొనసాగుతూ తుదిశ్వాస విడిచే వరకు కమ్యూనిస్టుగా లక్ష్మయ్య ఆదర్శప్రాయులుగా నిలిచారని అన్నారు. చనిపోయిన తర్వాత కూడా కమ్యూనిస్టులు మాత్రమే సమాజం గుర్తు పెట్టుకుంటుందని అన్నారు. నేడు సమాజంలో రోజువారి ప్రజల జీవనంలో అనేక సమస్యలు వస్తుంటే అధికారం ఉన్నా, లేకున్నా ప్రజా సమస్యలే ఏజెండాగా కమ్యూనిస్టులు మాత్రమే ప్రజలకు అండగా నిలబడుతు న్నారని అన్నారు. అటువంటి సిపిఎంతో అనేక ఉద్యమా ల్లో లక్ష్మయ్య పనిచేశారని అన్నారు. రేపల్లె ప్రాంత కమ్యూనిస్టు పార్టీ అగ్రనాయకులు కామ్రేడ్ కొరటాల సత్యనారాయణ, మోటూరి హనుమంతరావుతోపాటు కలిసి రైతాంగ సమస్యలు, నల్లూరిపాలెం ప్రాంతంలో దళితులు, వ్యవసాయ కూలీల సమస్యల మీద పార్టీతో పాటు ఎన్ని ఇబ్బందులు వచ్చినా ప్రజలా కోసం పనిచేశాడని అన్నారు. తన కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు తన చుట్టూ ఉండే ప్రజలకు నిరంతరం కమ్యూనిస్టు సిద్ధాంతం గురించి, కమ్యూనిస్టులు ఆశిస్తున్నా సమ సమాజం, సోషలిజం గురించి ప్రచారం నిర్వహించేవాడని అన్నారు. ఆయన ఆశయాల కోసం పనిచేస్తామని అన్నారు. ఆయన కుమారుడు అమిరినేని బసవపున్నయ్య, నల్లూరుపాలెం శాఖ కార్యదర్శి డి బాబురావు, సిపిఎం నేతలు కెవి లక్ష్మణరావు, కె రమేష్, జి ధర్మరాజు, బి ఆగస్టిన్, నల్లూరిపాలెం గ్రామస్థులు పాల్గొన్నారు.

లక్ష్మయ్యకు నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు

తహశీల్దార్ ప్రభాకరరావును సత్కరిస్తున్న ఐక్య వేదిక నాయకులు

తహశీల్దారుకు సత్కారం

ప్రజాశక్తి - చీరాల

చినగంజాం తహశీల్దారుగా పనిచేస్తున్న జీవిగుంట ప్రభాకరరావు జన్మదినం సందర్భంగా ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీస్ ఐక్య వేదిక నాయకులు ఆదివారం రామకృష్ణాపురంలోని ఆయన స్వగృహంలో కలసి సత్కరించారు. ఐక్య వేదిక అధ్యక్షులు జ్యోతి రమేష్ బాబు మాట్లాడుతూ ప్రభాకరరావు ఎక్కడ పని చేసినా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటారని అన్నారు. ఆయన నిండు నూరేళ్లు అష్టైశ్వర్యం, ఆరోగ్యాలతో జీవించి పేదలకు మరెన్నో సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో జ్యోతి శ్రీమన్నారాయణ మూర్తి, కొణిదల విజయ్ కుమార్, ఇస్తర్ల వెంకటసుబ్బారావు, అంకం నాగరాజు, కొమ్మాలపాటి బుజ్జి బాబు, మందా జోసప్, రోశయ్య, మంచు హనుమంతరావు, హర్షవర్ధన్, జ్యోతి డేవిడ్, పుట్టంరాజు కిషోర్ కుమార్, కోటి రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి
సోమవారం 18 నవంబర్ 2024

ప్రజలపై భారాలకు వ్యతిరేకంగా పోరాడండి

సిపిఎం నగర మహాసభలో జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ పిలుపు

ప్రజాశక్తి- ఒంగోలు సబర్బన్

ప్రజలపై కేంద్ర రాష్ట్ర,ప్రభుత్వాలు మోపుతున్న భారాలకు వ్యతిరేకంగా పోరాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సిపిఎం నగర మహాసభ సుందరయ్య భవన్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా హనీఫ్ మాట్లాడుతూ పజలపై రోజురోజుకు భారాలు అధికమవుతున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సూచనల మేరకు రాష్ట్రం వెంటనే కరెంటు ఛార్జీలు పెంచేందుకు సమాయత్త మవుతుందన్నారు. ట్రూ అప్ ఛార్జీల పేరుతో ప్రజలపై భారీగా భారాలు మోపుతున్నారన్నారు. తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచబోమని ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు చెప్పినట్లు గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కరెంటు ఛార్జీలు పెంచడంతోపాటు స్మార్ట్ మీటర్లు పెట్టి ప్రజలను దోచుకునేందుకు సిద్ధమవుతున్నారని తెలిపారు. నిత్యావసర వస్తువుల ధరలు రోజు రోజుకు పెరుగుతున్నాయని, వాటిని అదుపు చేయడం లేదని చెప్పారు. స్థానిక సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్య పరుస్తూ వారితో కలిసి పోరాడాలని కోరారు. ఒంగోలు నగరం రోజురోజుకు విస్తరిస్తుందన్నారు. కొత్త కొత్త పరిశ్రమలు రానున్నాయని, అక్కడ కార్మిక ఉద్యమాలు నిర్మించి వారికి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి. కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు దామా

మాట్లాడుతున్న సయ్యద్ హనీఫ్

శ్రీనివాసులు, తంబి శ్రీనివాసరావు,స్వామి, నగరకమిటీ సభ్యులు ఎస్‌డి.హుస్సేన్, తంగిరాల మహేష్, పాల్గొన్నారు. మహాసభకు ముందుగా పార్టీ జెండాను ఎవి. పుల్లారావు ఆవిష్కరించారు. మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి పార్టీ ప్రతినిధులు నివాళులర్పించారు.

నగర మహాసభ తీర్మానాలు ఇవే..

నగర సమగ్రాభివద్ధికి చర్యలు చేపట్టాలని, నగరంలో సమస్యలు పరిష్కారానికి రూ. 900 కోట్లు నిధులు కేటాయించాలని సిపిఎం నగర 13వ మహాసభ తీర్మానించింది. నగరమహాసభ సందర్భంగా ప్రతినిధుల సభ్ధానిక సుందరయ్య భవన్ లోని కామ్రేడ్ దేవరంపాటి వెంకటసుబ్బయ్య నగర్‌లో నిర్వహించారు. సభకు చీకటి శ్రీనివాసరావు, ఎండి. యాసిన్, జి.ఆదిలక్ష్మి అధ్యక్షత వహించారు. నగర కార్యదర్శి జి రమేష్ గత మూడేళ్లలో సిపిఎం చేసిన ఉద్యమాలు పోరాటాల గురించి మహాసభలో నివేదికలు ప్రవేశపెట్టారు. వాటిపై చర్చించిన ప్రతినిధులు కొన్ని తీర్మానాలు చేశారు. ఇందులో ప్రధానంగా నగర సమగ్ర అభివద్ధికి చర్యలు చేపట్టాలని సభలో తీర్మానించారు. పోతురాజు కాలువఆధునీకరణకు నిధులు కేటాయించాలని పనులు తక్షణమే పూర్తి చేయాలని కోరారు. తాగునీటి సమస్య పరిష్కారానికి రూ. 400 కోట్లు నిధులు ఇవ్వాలని. మౌలిక సదుపాయాలు కల్పనకు రూ .500 కోట్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ మహాసభలో తీర్మానం పెట్టారు. ఈ నిధుల సాధనకు ప్రజాప్రతినిధులు, అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. శివారు కాలనీల అభివద్ధికి ఎస్సీ ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఖర్చు చేయాలని కోరారు. రోడ్ల మరమ్మతులకు తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు. ఇందిరమ్మ కాలనీ, రాజీవ్ గహకల్ప కాలనీలో పెద్ద డ్రైన్లు నిర్మించాలని కోరారు. టిట్కో ఇళ్ల నిర్మాణం పూర్తికి నిధులు కేటాయించి పనులు పూర్తి చేసి ,లబ్ధిదారులకు అప్పగించాలని కోరారు. అగ్రహారం గేటు వద్ద అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని కోరారు. నగరంలోని శ్మశాన వాటికల అభివద్ధికి చర్యలు తీసుకోవాలని ,అక్కడ మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కోరారు.నగరంలో ఆస్తి పన్ను పెంపుపుదల నిలుపుదల చేయాలని కోరారు. గత ఎన్నికల ముందు ఒంగోలు నగరంలోని పేద ప్రజలకు అగ్రహారం, వెంగముక్కపాలెం వద్ద రిజిస్ట్రేషన్‌తో కూడిన పట్టాలు ఇచ్చారని ,లబ్ధిదారులకు ఇచ్చిన పట్టాలకు పొజిషన్ చూపించాలని, అక్కడ ఇల్లు నిర్మించాలని కోరారు. మహాసభల్లో ప్రతిపాదించిన తీర్మానాలను సభలో పాల్గొన్న ప్రతినిధులు ఆమోదించారు.

కార్పొరేట్ల కోసమే జమిలి ఎన్నికలు

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాబు

ప్రజాశక్తి-మద్దిపాడు

కార్పొరేట్ల లబ్ధి కోసమే జమిలి ఎన్నికలను తెరపైకి తెస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్‌కె.మాబు అన్నారు. మండల పరిధిలోని పెద్ద కొత్తపల్లి అంజయ్య నగర్‌లో సిపిఎం 6వ మండల మహాసభ ఆదివారం నిర్వహించారు. ముందుగా అమరవీరులకు జోహార్లు లర్పించారు. ఈ సందర్భంగా మాబు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చినా గత విధానాలనే అవలంబిస్తుందన్నారు. మోడీ

మాట్లాడుతున్న షేక్ మాబు

నియంతత్వ పాలనకు వ్యతిరేకంగా పోరాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు స్ఫూర్తిగా రైతుల ఉద్యమాన్ని తీసుకోవచ్చున్నారు. మన రాష్ట్రంలో ప్రతిపక్షం లేదని టిడిపి, వైసిపి, జనసేన పార్టీలు మోడీ కోసమే పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసే విధంగా ప్రజల్లో చైతన్యం తెచ్చే విధంగా మనందరమూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. తొలుత సిపిఎం జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు కాలం సుబ్బారావు, రఘురాం, మండల నాయకులు ఉబ్బా ఆదిలక్ష్మి, ఉబ్బా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కొత్తమెలిక..!

- రిజిస్ట్రేషన్ స్టాంప్‌ల అమ్మకాలకు అవస్థలు

- కొత్త నిబంధనలతో వెండర్లకు అదనపు భారం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

కూటమి ప్రభుత్వం నూతనంగా రిజిస్ట్రేషన్ స్టాంపుల అమ్మకాల్లో కొత్త మెలిక పెట్టింది. స్టాంపులు విక్రయించాలంటే అవస్థలు తప్పేలా లేవు. ఎవరైనా స్టాంపులు కొనుగోలు చేస్తే ఓటీపీ చెప్పాలని కొత్త నిబంధన తెచ్చింది. దీంతో స్టాంప్ వెండర్లు అయోమయంలో పడ్డారు. కక్షిదారులు, వెండర్లను దష్టిలో పెట్టుకుని పాత పద్ధతినే కొనసాగించాలని కోరుతున్నారు.

ప్రస్తుత నిబంధనల ప్రకారం స్టాంప్‌లు విక్రయించాలంటే కంప్యూటర్, ప్రింటర్, స్కానర్, ఇంటర్‌నెట్ కనెక్షన్ తప్పకుండా ఉండాల్సిందే. ఇవ్వన్నీ ఏర్పాటు చేసుకోవాలంటే ఖర్చులు తడిసి మోపెడవుతాయని స్టాంపు వెండర్లు వాపోతున్నారు. నూతన విధానం తనకు అదనపు భారం మారుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాత పద్ధతిని కొనసాగించాలని కోరుతున్నారు.

యర్రగొండపాలెం కేంద్రంగా..

యర్రగొండపాలెంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఉంది. ఈ కార్యాలయం పరిధిలో యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం మండలాలలకు సంబంధించిన క్రయ, విక్రయాలకు రిజిస్ట్రేషన్లు జరుగుతుంటాయి. గత ప్రభుత్వం రూ.50, రూ.100 నాన్ జ్యూడిషియల్ స్టాంపులను కక్షిదారులకు దూరం చేసింది. నాణ్యత లేని ఈ స్టాపింగ్‌ను ప్రవేశపెట్టి అభాసుపాలైంది. కూటమి ప్రభుత్వం తక్కువ స్టాంపులను స్టాంపు వెండర్లకు సరఫరా చేసింది. రూ.50, రూ.100 నాన్ జ్యూడిషియల్ స్టాంపులు అందుబాటులోకి రావడంతో కక్షిదారులు వాటిని కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్‌లకు, అగ్రిమెంట్లకు వినియోగించుకుంటున్నారు.

కొత్తమెలికతో..

ఇక నుంచి ఆన్‌లైన్‌లో స్టాంపులు విక్రయించాలని రాష్ట్ర ప్రభుత్వం కొత్త మెలిక పెట్టింది. దీంతో స్టాంప్ వెండర్లు పలుచోట్ల నూతనంగా వెండర్లకు సరఫరా చేసిన స్టాంపుల కోసం ఇండెంట్లు వేయలేదు. ఎందుకంటే ఈ విధానంలో స్టాంప్ వెండర్లు కక్షిదారులకు స్టాంపులు విక్రయించాలంటే ముందుగా స్టాంపు వెండర్ల ఆధార్ నెంబర్ ఎంట్రీ చేసి వారి ఫోన్‌కు వచ్చిన ఓటిపి ఆధారంగా కక్షిదారుల ఆధార్ కార్డుల ద్వారా వారి ఆధార్ నెంబర్ ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి. తర్వాత సదరు ఆధార్ కార్డుకు అనుసంధానం చేసిన ఫోన్‌కు

వచ్చే ఒటిపి స్టాంప్ వెండర్లకు కక్షిదారులు చెప్పాలి. అప్పుడు కక్షిదారుల పేరు మీద ఆధార్ నమోదు అయిన వివరాలు ప్రింట్ అయి బైటకు వస్తుంది. స్టాంప్ వెండర్లు స్టాంపు అమ్మేటప్పుడు ఈ విధానం అమలు చేయవలసి ఉంటుంది.

భారంగా మారిన నూతన విధానం..

రిజిస్ట్రేషన్ స్టాంపుల అమ్మకాలకు కూటమి ప్రభుత్వం నూతన విధానాన్ని ముందుకు తీసుకురావడంతో స్టాంపు వెండర్లకు భారంగా మారింది. వారు కంప్యూటర్, ప్రింటర్, ఇంటర్నెట్ కనెక్షన్ తీసుకోవాలి వస్తుంది. ఈ విధానం వల్ల కక్షిదారులు స్టాంప్ వెండర్లు చాలా ఇబ్బందులు పడుతారు. అందువలన పాత పద్ధతిలో అనగా వెండర్‌ల దగ్గర ఉండే స్టాంప్‌ల విక్రయం బుక్‌లో నమోదు చేసి స్టాంపులను విక్రయించే పాత పద్ధతిని అమలులోనికి తీసుకురావాలని స్టాంప్ వెండర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే దామచర్ల

సమస్యల పరిష్కారానికి కృషి

ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రైవేట్ స్కూల్స్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు పేర్కొన్నారు. స్థానిక ఆచార్య రంగా భవన్‌లో ఎపిటిసిఎ ఒంగోలు యూనిట్ స్పోర్ట్స్ మీట్-2024 బహుమతి ప్రదానోత్సవం, కొత్త కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావుకు యూనిట్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ఎపిటిసిఎ ఒంగోలు యూనిట్ అధ్యక్షుడు ములకా రామిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఒంగోలు ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రైవేట్ విద్యాసంస్థలకు సమస్యలు వస్తే తాను ముందుడి పరిష్కరిస్తామన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థలు చేస్తున్న సేవలను కొనియాడారు. ఎపిటిసిఎ రాష్ట్ర అధ్యక్షుడు పి.ప్రకాష్ బాబు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు ప్రైవేట్ స్కూల్స్‌కు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం ఎపిటిసిఎ ఒంగోలు యూనిట్ అధ్యక్షురాలు లక్ష్మీ కార్యదర్శి పి.శ్రీనివాసరావు, కోశాధికారిగా జి. శ్రీనివాసరావును ఎమ్మెల్యే దామచర్ల అభినందించారు. బాలల దినోత్సవం సందర్భంగా వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ హర్షిణి విద్యాసంస్థల అధినేత గోరంట్ల రవికుమార్, శ్రీ సరస్వతి విద్యాసంస్థల అధినేత ఎవి. రమణారెడ్డి ఎపిటిసిఎ జిల్లా అధ్యక్షులు పిడుగు జాలి రెడ్డి, ఒంగోలు ఎంఇఒ కిషోర్ బాబు, సీనియర్ సభ్యులు ఆంధ్ర శ్రీను, నారాయణ, యేసు పాదం, సుబ్బారావు, శ్రీనివాస రావు, మైఖేల్ తదితరులు పాల్గొన్నారు.

మండల, మున్సిపల్ స్థాయిలో నేటి నుంచి అర్జీల స్వీకరణ

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి వాటిని నిర్దిష్ట గడువులోపు పరిష్కరించే ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని ఈ నెల 18 నుంచి మండల, మున్సిపల్ స్థాయిలోనూ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి సమీప మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాల్లో దరఖాస్తులు సమర్పించుకోవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రజలకు పాలనను మరింత చేరువచేసేందుకు ఈ ఏర్పాటు చేసినట్లు వివరించారు. దీనివల్ల త్వరితగతిన సమస్యలను పరిష్కరించేందుకు వీలవుతుందన్నారు. విస్తత ప్రజా ప్రయోజనాలను దష్టిలో ఉంచుకొని అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో నిబద్ధతతో సమస్యల సత్వరం పరిష్కారానికి ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

'హ్యాపీ కిడ్స్' విద్యార్థులకు పతకాలు

ప్రజాశక్తి-కొండపి

ఒంగోలులో కొత్త కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న షాదీఖానాలో రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలు ఆదివారం నిర్వహించారు. ఈ పోటీల్లో కొండపి హ్యాపీ కిడ్స్ స్కూల్ విద్యార్థులు 9 మంది పతకాలు సాధించినట్లు అంతర్జాతీయ తైక్వాండో మాస్టర్ మారుతి ప్రసాదు తెలిపారు. విజయ్ కుమార్‌కు బంగారు పతకం, రితీష్ కుమార్, కార్తీక్, కౌశిక్ సాయికి వెండి పతకం, హేమంత్ కుమార్, శ్వేతనియో, సద్విన్ తేజ్, సాయి సాంకేత్, రోహన్ కుమార్ రజత పతకం సాధించినట్లు తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, సిబ్బంది అభినందించారు.

విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యవర్గం ఎన్నిక

జిల్లా అధ్యక్షుడిగా రావుల బాపయ్య

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర పరిశీలకులు, సంఘ కోశాధికారి పి నాగరాజు పర్యవేక్షణలో జిల్లా పరిధిలోని అద్దంకి, ఇంకొల్లు, మార్టూరు మండలాలకు అధ్యక్ష, కార్యదర్సులుగా రావుల బాపయ్య, కరి కమలేశ్వరరావును మార్టూరు విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కోశాధికారిగా పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తి, అసోసియేషన్ అధ్యక్షులుగా షేక్ కమాలుద్దీన్, తేలప్రోలు కృష్ణయ్య, ఉపాధ్యక్షులుగా షేక్ మస్తాన్ వలి, తగిరిశ వీరాంజనేయులు, మార్టూరి పిచ్చయ్యశర్మ, ఎ హరిప్రసాద్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా యువి

నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

గోపాలరావు, కొయ్యలమూడి హనుమంతరావు, సంయుక్త కార్యదర్శులుగా కొనికి పాపేశం పంతులు, టి మురళీధరన్, కరణం లక్ష్మయ్య, జంధ్యాల వెంకటరమణ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రావుల బాపయ్య మాట్లాడుతూ దీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. మార్టూరు కేంద్రంగా ఏర్పాటు చేసిన విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో బాపట్ల జిల్లాకు సంబంధించి సమావేశాలు, సమీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో గత కొన్నేళ్లుగా విశ్రాంత ఉద్యోగుల సంఘంలో బాధ్యతలు నిర్వహించి సంఘ అభివృద్ధికి ఎంతగానో తోడ్పాటు అందించిన రావుల బాపయ్య బాపట్ల జిల్లాకు చెందిన అద్దంకి, ఇంకొల్లు, మార్టూరు మండల శాఖలకు అధ్యక్షుడిగా తిరిగి మరో సారి ఎంపిక కావడం పట్ల సిఐటియు జిల్లా నాయకులు బత్తుల హనుమంతరావు, విశ్రాంత ఉద్యోగులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పి చిట్టిబాబు, టివి రమణయ్య, కె రామారావు, పి శివరామకోటేశ్వరరావు, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌ను పరిశీలిస్తున్న చీరాల డిఎస్‌పి మహ్మద్‌మొయిన్

ప్రజలతో మమేకమై పనిచేయాలి

ప్రజాశక్తి - అద్దంకి

పోలీసులు ప్రజలతో మమేకమై పనిచేయాలని చీరాల డిఎస్పి మహమ్మద్ మోయిన్ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వివిధ కూడళ్ళలో సిఐ కృష్ణయ్య, ఎస్ఐ ప్రవీణలతో కలసి ట్రాఫిక్‌ను పరిశీలించారు. అనంతరం మండలంలోని ధర్మవరం గ్రామంలోని పికెట్‌ను పరిశీలించి తగు సూచనలు చేశారు. పోలీసు స్టేషన్లో సిబ్బందితో మాట్లాడారు. డ్యూటీల విషయంలో సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

వైద్య పరీక్షలు చేస్తున్న శంకర్ కంటి ఆసుపత్రి వైద్యులు

ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి - యద్దనపూడి

మండల కేంద్రమైన యద్దనపూడిలోని జెడ్‌పి ఉన్నత పాఠశాల ఆవరణలో ఏలూరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. శంకర్ కంటి ఆసుపత్రి వైద్యులు కంటి పరీక్షలు చేశారు. అవసరమైన వారికి కంటి చికిత్సలకు సిపార్సు చేశారు. 672మంది పరీక్షలు చేయించుకోగా 219 మందికి కంటి శస్త్ర చికిత్సలకు అవసరమని నిర్ణయించారు. వైద్య శిబిరంలో ప్రత్యేక వైద్య బృందం బిపి, షుగర్, రక్త పరీక్షలు చేశారు. మొదట ఎన్‌టి రామారావు, ఏలూరి నాగేశ్వరరావు చిత్ర పట్టాలకు పూల మాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ రేణుక, బాలకోటేశ్వరరావు, గొట్టిపాటి రాంబాబు, రావిపాటి సీతయ్య, సుధాకర్, వెంకటేశ్వర్లు, వీరయ్య, తారక, రంగయ్య పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అధికారి

శ్మశాన వాటికలకు స్థలం కేటాయిస్తాం

ప్రజాశక్తి - మేదరమెట్ల

స్మశాన వాటికకు స్థలం కేటాయిస్తామని తహశీల్దారు జివి సుబ్బారెడ్డి చెప్పారు. ఆదివారం జరిగిన కొరిసపాడు మండలం సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రాధాన్యత కలిగిన అంశాలేమీ చర్చకు రాకపోయినప్పటికీ స్మశానానికి స్థలాలు లేని గ్రామాల్లో సర్వే చేసి స్థలం కేటాయించాలని ప్రభుత్వం ఆదేశించినట్లు తెలిపారు. వివిధ గ్రామాల్లోని సాధారణ సమస్యలను సర్పంచులు సమావేశం దృష్టికి తెచ్చారు. వీటిపై ఎంపిడిఒ ఆర్ రాజ్యలక్ష్మి స్పందించారు. సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. లెక్కకోసం సమావేశం జరిపారే తప్ప ఏ గ్రామానికి ఏమి అవసరమనే చర్చ లేకపోవడంతో పలువురు పెదవి విరిచారు. సమావేశంలో ఎంపిపి సాదినేని ప్రసన్నకుమారి, జడ్పిటిసి టి వెంకటరమణ, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చేతిరాత పోటీలు

అద్దంకి గ్రంథాలయంలో చేతిరాత పోటీలు

నిజాంపట్నంలో వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - అద్దంకి

గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రోటరీ క్లబ్, సృజన ఆధ్వర్యంలో దివాకర్ దత్తు అధ్యక్షతన చిన్నారులకు హ్యాండ్ రైటింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. రోటరీ క్లబ్ ద్వారా గ్రంథాలయానికి దివాకర దత్తు హ్యాండ్ మైక్ సెట్ స్పీకర్ బహుకరించారు. ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య మాట్లాడుతూ పోలీసు చేతిలో లాటి ఉంటే ఎలా ఉంటుందో వక్త చేతిలో మైకు ఉంటే అలా ఉంటుందని అన్నారు. సృజన ఆధ్వర్యంలో కవి సమ్మేళనం నిర్వహించారు. గ్రంథ పాలకుడు చుండూరు సుగుణరావు, డాక్టర్ యు దేవపాలన, జ్యోతి చంద్రమౌళి, మల్లాది శ్రీనివా సరావు, మన్నం త్రిమూర్తులు, సంధిరెడ్డి శ్రీనివాసరావు, జ్యోతిష్మతి, భువనేశ్వరి, సూరి, మస్తానరావు పాల్గొన్నారు.

కొల్లూరు : గ్రంథాలయంలో సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్‌కు నచ్చిన దేశభక్తి గీతాలు అనే అంశంపై పోటీలు నిర్వహించారు. పోటీలకు ఎన్ శివరామ కృష్ణ, జి మహేంద్ర, కె ఆదినారాయణ న్యాయ నిర్ణేతగా ఉన్నారు. కిష్కిందపాలెం విఆర్ఓ సిహెచ్ వెంకటరత్నం పాల్గొన్నారు. విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. దేశభక్తి గేయాల పోటీలు గ్రంథాలయ అధికారి కనకదుర్గ నిర్వహించారు.

నిజాంపట్నం : స్థానిక గ్రంథాలయం నందు ఆదివారం విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు గ్రంథాలయ నిర్వాహకులు ఎన్ విజయలక్ష్మి తెలిపారు. విద్యార్థులకు శ్రీశ్రీ, గురజాడ అప్పారావు, వేమన వంటి కవుల గురించి డిబేట్ నిర్వహించారు. హై స్కూల్ కమిటీ సభ్యులు గీత పావని పాల్గొన్నారు.

చీరాల : గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం జరిగిన కవి సమ్మేళనం అలరించింది. ఈ సందర్భంగా కవులను గ్రంథ పాలకురాలు దండమూడి ధనమ్మ ఘనంగా సత్కరించారు. కవులు వడలి రాధాకృష్ణ, కృష్ణ మోహన్, మెడబలిమి లూకా, పవని భాను చంద్ర మూర్తి, పవని సురేష్ చంద్ర మూర్తి, కుర్రా రామారావు, ఆకురాతి ద్రాక్షాయిని వివిధ సామాజిక అంశాలపై తమ కవితా గానం చేశారు. జనరల్ నాలెడ్జిపై క్విజ్ పోటీలు నిర్వహించారు. పవని భాను చంద్ర మూర్తి క్విజ్ మాస్టర్‌గా వ్యవహరించగా లూకా, చుండూరి కృష్ణ మూర్తి పర్యవేక్షించారు.

కొల్లూరు గ్రంథాలయంలో వారోత్సవాలు

కవులను సత్కరిస్తున్న గ్రంథ పాలకురాలు డి ధనమ్మ

పర్చూరు వాగులో నిలిచిన నీటి ప్రవాహం

- కొద్దిపాటి వరద వచ్చినా పంట పొలాలు ముంపు
- అభివృద్ధి చేయాలని రైతులు డిమాండ్

ప్రజాశక్తి - పర్చూరు

ముళ్ళ పొదలు, చిల్లచెట్లతో అడవి లాగా పర్చూరు డ్రైనేజీ వాగు మారింది. వాగులో దట్టంగా పెరిగిన చెట్లతో నీళ్లు ముందుకు కదలని పరిస్థితి ఏర్పడింది. కొద్దిపాటి వర్షం వచ్చినా వాగు సమీపంలోని వందలాది ఎకరాల పంట భూములు ముంపుకు గురవుతున్నాయి. సంవత్సరాల తరబడి చిల్ల చెట్లు పెరిగిపోయాయి. సంబంధిత డ్రైనేజీ అధికారులు ఎవ్వరూ పట్టించుకోలేదు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో వాగుల అభివృద్ధి వైపు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవు. దీనివల్ల పర్చూరు వాగు పరిస్థితి అధ్వానంగా తయారైంది. నీరు పారే పరిస్థితి లేదు. గతేడాది వచ్చిన వరదల కారణంగా వాగు పరివాహ ప్రాంతాల్లోని వేల ఎకరాల్లో పంట ముంపుకు గురై రైతులు తీవ్రంగా నష్టపోయారు. దీనికి తోడు పర్చూరు పరిసర గ్రామాల్లో అనేక మంచినీటి చెరువులను పర్చూరు వాగు ద్వారా నింపుకోవాల్సి ఉంది. ప్రస్తుతం వాగులో చిల్ల చెట్లు ముళ్ళ పొదలతో నిండిపోయి అధ్వాన్నంగా మారింది. ఇదే వాగులోని నీటిని ఆయా గ్రామాల ప్రజలు మంచినీటి అవసరాలకు వినియోగించవలసిన పరిస్థితి. వాగును అభివృద్ధి చేయాలని అనేక మార్లు రైతు సంఘం నాయకులు, రైతులు జిల్లా అధికారులకు మొరపెట్టుకున్నారు. అయినప్పటికీ అధికారులు పట్టించుకోలేదు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి వాగులో పెరిగిపోయిన ముళ్ళ చెట్లను తొలగించాలని, వాగును అభివృద్ధి చేయాలని రైతు సంఘం జిల్లా

ముల్లచెట్లతో మూసుకుపోయిన పర్చూరు వాగు

ఉపాధ్యక్షులు బండి శంకరయ్య, కృష్ణంశెట్టి రామకోటేశ్వరరావు కోరారు. పర్చూరు వాగును అభివృద్ధి చేసి ముంపుకు గురి అవుతున్న పంట పొలాలను ఆదుకోవాలని కోరారు. ఓడరేవు, పిడుగురాళ్ల రోడ్డు అభివృద్ధి చేస్తున్న నేపథ్యంలో పసుమర్రు నుంచి వచ్చే రోడ్డు పక్కన ఉన్న కాలవ ద్వారా వరద నీరు, ఈ రోడ్డు అభివృద్ధి చేయటం తో ఆ పెద్ద కాలువ పూడిపోయింది. ఎక్కడెక్కడ వరద నీరు దిగువ ప్రాంతానికి చేరి పంట పొలాల రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది. వరద నీరు పోయేందుకు కాలువలు ఏర్పాటు చేయాలని, పర్చూరు వాగులో వెనువెంటనే ఆ చిల్ల చెట్లు, ముళ్ళ చెట్లు తొలగించి అభివృద్ధి చేయాలని కోరారు. లేకుంటే ఆ వరద నీటితో పర్చూరు ముంపుకు గురయ్యే ప్రమాదం ఉందని వివరించారు. సంబంధిత అధికారులు వెనువెంటనే స్పందించి వాగు అభివృద్ధితో పాటు వాడరేవు పిడుగురాళ్ల రోడ్డు ప్రక్కన డ్రైనేజీ పోయే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

మురుగు కాలువపై నిర్మిస్తున్న కట్టడం

కాలువపై అక్రమ నిర్మాణం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని ఐలవరంలో ఎన్టీఆర్ విగ్రహ సమీపంలో అధికార పార్టీకి చెందిన నాయకుడు సాక్షాత్తు మురుగు కాలువపైనే కట్టడాన్ని నిర్మించటం గ్రామస్తులను విస్మయానికి గురిచేస్తుంది. కనీసం మురుగు పోవడానికి తూములు కూడా ఏర్పాటు చేయకుండా కాలువను పూడ్చి నిర్మాణాన్ని చేపట్టడంతో గ్రామస్తులు విమర్శిస్తున్నారు. మురుగు కాలువను పూర్తిగా పూడ్చివేసి కట్టడం నిర్మిస్తే భవిష్యత్తులో పూడికతీత చేపట్టి మురుగు పారుదలకు చర్యలు చేపట్టడానికి ఇలాంటి కట్టడాలు ఆటంకంగా మారటమే గాక అదనపు సమస్యలు ఎదురవుతాయని అంటున్నారు. ప్రారంభ దశలోనే ఇలాంటి అక్రమ కట్టడాలకు అడ్డుకట్ట వేసి మరొకరు అక్రమాలకు పూను కోకుండా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి కోటేశ్వరరావు మాట్లాడుతూ మురుగు కాలువను పూడ్చివేసి కట్టడం సరైనది కాదని, తక్షణమే పరిశీలించి నిర్మాణాన్ని నిలిపేస్తామని తెలిపారు.

రామ్మూర్తి మృతికి సంతాపం తెలుపుతున్న టిడిపి నేతలు

రామ్మూర్తినాయుడుకు నివాళి

ప్రజాశక్తి - రేపల్లె

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు మృతికి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు స్థానిక టిడిపి కార్యాలయంలో ఘనంగా నివాళి అర్పించారు. ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గోగినేని పట్టాభి రామారావు, టిడిపి నాయకులు దాసరి అమర్నాథ్, వెనిగళ్ళ శివ సుబ్రహ్మణ్యం, పి సాయిబాబు, వై రంగారావు, రేపల్లె సురేష్, మేక రామకృష్ణ, పరుచూరి విజయ్ కుమార్, సాయి, ఎం వీరాంజనేయులు పాల్గొన్నారు.

వేమూరు : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోదరుడు, మాజీ శాసన సభ్యులు రామ్మూర్తి నాయుడు మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని శాసన సభ్యులు అక్కా ఆనందబాబు పేర్కొన్నారు.

రంగవల్లులు దిద్దుతున్న మహిళలు

ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా స్థానిక మాటూరు గ్రంథాలయంలో విద్యార్థులు, మహిళలకు రంగవల్లుల పోటీలు ఆదివారం నిర్వహించారు. 35 మందికిపైగా విద్యార్థినిలు, మహిళలు పాల్గొన్నారు. మెడతాటి గంగాభవాని న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. జూనియర్స్ విభాగంలో ముగ్గురు, సీనియర్స్ విభాగంలో ముగ్గురు చొప్పున విజేతలను ఎంపిక చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ కలపాల సుభాష్ చంద్రబోస్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

భట్టిప్రోలులో గాలులకు నేల వాలుతున్న వరి పైరు

నేల వాలుతున్న వరి పైరు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మారిన వాతావరణ పరిస్థితుల దృష్ట్యా మరో 10రోజుల్లో కోత దశకు చేరుకొనున్న వరిపైరు క్రమక్రమంగా నేల వాలుతుంది. ఇటీవల కురిసిన చిరుజల్లులతో మండలంలో వివిధ ప్రాంతాల్లో ఈపాటికే వరి పంట నేల వాలి కంకి నీటిలో తేలి ఆడుతుండగా మిగిలిన పొలాల్లో కూడా వీస్తున్న కొద్దిపాటి గాలులకే పైరు నేల వాలిపోతుంది. ఆరు గాలం కష్టపడి సాగు చేసి పండించిన పంట చేతికందే సమయానికి ప్రకృతి వైపరీత్యాలు రైతులకు ప్రతి ఏటా తీవ్ర నష్టాన్ని కలిగిస్తుంది. గత నాలుగేళ్లుగా వరి పంట కోత సమయానికి వర్షాలు సంభవించి కోతలు కొయ్య కుండానే నేలవాలి నీటిలో తేలడం, కోసిన పైరు పనలు మునిగి నష్టపో యారు. ప్రస్తుతం రబీ సీజన్లో మినుము పంట సాగు చేసేందుకు సిద్ధపడుతున్నారు. ఇలాంటి తరుణంలో గత వర్షాలకు తట్టుకొని పంటలు పండించి చేతికి అందుతుందనుకున్న సమయంలో అల్పపీడనం వర్షాలతో రైతుల్లో గుబులు రేపుతుంది. ఈ ఏడాదైనా ఉన్న పంట సక్రమంగా పండగా చేతికి అందుతుందను కున్న సమయంలో నేల వాడటం, ఆకాశం మేఘావృతం కావడం చూస్తుంటే భయాందోళన కలుగుతుందని రైతులకు వాపోతున్నారు.

ఆటలతో వ్యక్తిత్వ వికాసం

ప్రజాశక్తి - బాపట్ల

వ్యక్తిత్వ వికాసానికి దోహదపడే క్రీడలు విద్యలో అంతర్భాగమని ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం స్టూడెంట్ అఫైర్స్ డీన్ జి కరుణాసాగర్ అన్నారు. ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం 2024 - 25 వార్షిక 2వ దశ అంతర కళాశాలల క్రీడా, సాంస్కృతిక, సాహిత్య పోటీల ప్రారంభోత్సవ సభలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు తమకు అభిరుచి ఉన్న క్రీడల్లో నిత్యం సాధన చేయాలని అన్నారు. విశ్వవిద్యాలయం క్రీడలను ప్రోత్సహించేందుకు విశేషంగా కృషి చేస్తుందని అన్నారు. విద్యార్థులకు కావలసిన మౌలిక అవసరాలను గుర్తించి క్రీడా ప్రాంగణాలను అభివృద్ధి చేయడమేకాక తగిన వసతులు సమకూరుస్తుందని అన్నారు. విద్యార్థులు క్రీడలను తమ రోజువారీ జీవితంలో భాగం చేసుకోవాలని చెప్పారు. గుంటూరు యూనియన్ బ్యాంకు డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎస్ జవహర్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే విలువైన కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వ్యాయామ విద్య విభాగాధిపతి రవికాంత్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న కాలంలో ఐసిఏఆర్ నిర్వహించే పోటీల్లో కూడా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ పి ప్రసూనా రాణి, ఎన్‌టిఆర్ కాలేజ్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ అసోసియేట్ డీన్ ఎం సర్దార్ బేగ్, కాలేజ్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజినీరింగ్ కళాశాల అసోసియేట్ డీన్ డిడి స్మిత్ పాల్గొన్నారు.

క్రీడలను ప్రారంభిస్తున్న కరుణాసాగర్

గన్ పంతులు 'యాకుబ్ ఆలీ' కన్నుమూత

ప్రజాశక్తి - బాపట్ల

గన్ పంతులు (ఫైల్‌ఫోటో)

చందోలుకు చెందిన గన్ పంతులుగా ప్రసిద్ధిగాంచిన సయ్యద్ యాకుబ్ అలీ (80) శనివారం రాత్రి మరణించారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులుగా జీవితాన్ని ప్రారంభించిన ఆయన మండలంలోని వెదుళ్ళపల్లి, చందోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పాతికేళ్ల ఉపాధ్యాయునిగా విశిష్ట సేవలు అందించారు. స్వచ్ఛందంగా ఉద్యోగ విరమణ చేశారు. అప్పటి నుండి తానే స్వయంగా విద్యా సంస్థలు ఏర్పాటు చేసి నిరుపేద విద్యార్థులకు ఆర్థిక చేయూత అందించారు. వాళ్ల చదువుకు అవసరమైన సహకారాన్ని అందజేశారు. ఆయన అసలు పేరు యాకూబ్ అలీ. చాలా తక్కువ మందికి తెలుసు. గన్ పంతులుగా ఆయన నామ కరణం స్థిరపడిపోయింది. పెన్ పట్టుకోవాల్సిన ఈ పంతులు గన్ పట్టుకున్నారంటే ఆశ్చర్యం కలుగుతుంది. వంశ పారంపర్యంగా స్వీయ రక్షణ కోసం ఆనవాయితీ ప్రకారం వస్తున్న అదే విధానాన్ని కొనసాగిస్తూ వచ్చిన యాకుబ్ అలీ దగ్గర గన్ ఉండేది. అలా ఈ పంతులు పేరు గన్ పంతులుగా మారింది. అది కాస్త పూర్తిస్థాయి ప్రచారంలోకి వచ్చేసింది. ధవళ వస్త్రాల్లో కనిపించే గన్ పంతులు ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ చందోలు ప్రాంతంలోనే కాకుండా పరిసర గ్రామాల్లో మంచి పేరు గడించారు. చందోలులో ఆయన స్థాపించిన విద్యా సంస్థల్లో విద్య అభ్యసించిన ఎందరో విద్యార్థులు ఉర్దూ ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించి రాష్ట్రస్థాయిలో గన్ పంతులు విద్యా సంస్థల పేరును ఇనుమడింప చేశారు. ఈ గ్రామం నుండి ఉర్దూ ఉపాధ్యాయులైన అనేక మంది గన్ పంతులు ఏర్పాటు చేసిన విద్యా సంస్థల్లో చదువుకున్న వారే. నిరుపేద మైనార్టీ విద్యార్థులను అక్షరాస్యులుగా చేయాలనే ఆయన బలమైన సంకల్పం, ఆయన నిరంతర ఆలోచన విధానం ఆయనను విద్యా దాతగా నిలబెట్టింది. చందోలు పరిసర గ్రామీణ ప్రాంతాల్లో విద్యా సుగంధాల పరిమళాలు వెదజల్లిన గన్ పంతులు విద్యా సంస్థలు నేటికీ విశిష్టమైన సేవలు అందిస్తూనే ఉన్నాయి. 8 పదుల వయసులో సైతం విద్యా రంగ వికాసానికి నిరంతరం తాపత్రయ పడుతూనే ఆయన కన్ను మూశారు. ఆయన మృతి పట్ల పలువురు అక్షర నివాళులర్పించారు. విద్యారంగానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. చందోలు ముస్లిం స్మశాన వాటికలో ఆయన అంత్యక్రియలు ఆదివారం జరిగాయి. ఆయనకు భార్య, ఐదుగురు కుమారులు, కుమార్తె ఉన్నారు.

చీకట్లో నడిపించిన చోటే... పూలతో స్వాగతం

• కష్టపడినవారికి ప్రాధాన్యత కల్పించిన టిడిపి • లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావుకు ఘన సన్మానం

సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య

ప్రజాశక్తి - చీరాల

టిడిపి ఇన్చార్జిగా చీరాలకు వచ్చిన రోజు చీకట్లలో నడిపించారని, నేడు ప్రజలు అందరి కృషితో ఎమ్మెల్యేగా గెలిచి అదే రోడ్డులో ఎంఎం కొండయ్య పూలతో స్వాగతం అందుకున్నారని టిడిపి నాయకులు పేర్కొన్నారు. స్థానిక అంబేద్కర్ భవనంలో ఎమ్మెల్యే కొండయ్య ఆధ్వర్యంలో లిడ్ కార్పొరేషన్ చైర్మన్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన పిల్లి మాణిక్యరావుకు, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ సలగల రాజశేఖర్‌కు ఆత్మీయ సన్మానం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈపురు పాలెం స్ట్రైట్ కట్ నుండి అంబేద్కర్ భవనం వరకు ర్యాలీ నిర్వహించారు. కొండయ్య మాట్లాడుతూ కష్టపడిన అందరికీ సముచిత స్థానం సిఎం చంద్రబాబు నాయుడు కల్పించారని అన్నారు. అవినీతి ఆరోపణలను కొంతమంది తనపై ఉద్దేశపూర్వకంగా చేస్తున్నారని అన్నారు. వాస్తవాలు ప్రజలకు తెలుసని అన్నారు. ఎన్ని ఆరోపణలు చేసినా నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నానని అన్నారు. నాడు గుంతల మయంగా ఉన్న పందిళ్లపల్లి, ఈపురుపాలెం రహదారి నేడు చక్కటి తారు రోడ్డుతో ప్రశాంత ప్రయాణాలు జరుగుతున్నాయనేది నిదర్శనమని అన్నారు. ఈ సందర్భంగా లిడ్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు మాట్లాడుతూ ఉద్యమాల గడ్డ చీరాలని అన్నారు. కారంచేడులో జన్మించిన తనకు లిడ్ చైర్మన్‌గా రాష్ట్ర బాధ్యతలు అప్పగించారని, అదే విధంగా హోం మంత్రిగా అనితకు బాధ్యతలు ఇచ్చి దళితుల పట్ల ప్రేమను చంద్రబాబు చాటుకున్నారని అన్నారు. గత ఐదేళ్లలో సైకో పాలన జరగడంతో రాష్ట్రం 25ఏళ్ల వెనక్కి వెళ్లిందని ఆరోపించారు. ముందుగా సీఎం చంద్రబాబు సోదరుడు, మాజీ శాసన సభ్యులు నారా రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం ఆత్మీయ సత్కారంలో భాగంగా పిల్లి మాణిక్యరావు, సలగల రాజశేఖర్‌ను గజమాలతో ఎమ్మెల్యే కొండయ్య ఘనంగా సత్కరించారు. టిడిపి నాయకులు డేటా నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సత్కార కార్యక్రమంలో ఎం జాహ్నవి, నాతాని ఉమామహేశ్వ రరావు, ఉసురుపాటి సురేష్, కౌతవరపు జనార్దన్, మాజీ జెడ్‌పిటిసి గుద్దంటి చంద్రమౌళి, జనసేన నాయకులు గూడూరు శివరాం ప్రసాద్, మోహిద్దీన్, షేక్ యాసిన్, కె రజిని పాల్గొన్నారు.

లిడ్‌క్యాప్ చైర్మన్ మాణిక్యరావును సన్మానిస్తున్న కొండయ్య

మాట్లాడుతున్న ముప్పలనేని శ్రీనివాసరావు

పేదలకు ఉచిత వైద్య సేవలు

ప్రజాశక్తి - బాపట్ల

విద్యాదాత, మాజీ శాసన సభ్యులు ముప్పలనేని శేషగిరిరావు 5వ వర్ధంతి సందర్భంగా ఎంఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణంలోని రోటరీ కళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య పరీక్షా శిబిరానికి విశేష స్పందన లభించింది. శిబిరాన్ని ఎంఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టీ, బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు ప్రారంభించారు. ఎంఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు ఉచిత వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. పెదకాకాని శంకర కంటి ఆసుపత్రి, గుంటూరు జిల్లా అంధత్వ నివారణ సంస్థ సౌజన్యంతో జరిగిన వైద్యశిబిరంలో 300మంది శిబిరానికి హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు. శంకర కంటి ఆస్పత్రి వైద్యులు డాక్టరు చేతన, నాగబాబు కంటి పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఎస్ఆర్ ట్రస్ట్ సభ్యులు నాగేశ్వరరావు, హరిబాబు, సుబ్బారావు, ముప్పలనేని సుమంత్, నామ భవ్యతేజ పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న నక్క ఆనందబాబు

వివాహ వేడుకల్లో ఆనందబాబు

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని దోనేపూడి గ్రామానికి చెందిన లంక దాసు కుమారుని వివాహ వేడుకల్లో ఎంఎల్‌ఎ నక్క ఆనందబాబు పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూదన ప్రసాద్, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థిక సహాయం అందిస్తున్న నిర్వాహకులు

ఫ్రెండ్స్ యూత్ ఆర్థిక చేయూత

ప్రజాశక్తి - బాపట్ల

రైలు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కూలి పనులు చేసుకోలేని పరిస్థితుల్లో ఉపాధి లేని నిరుపేద బాధితుడు తన్నీరు ఆంజనేయులుకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు ఆదివారం ఆర్థిక సహాయం అందించారు. వైద్యశాల్లో చికిత్స పొంది ఇంటి వద్ద ఉన్న క్షతగాత్రుడిని ఆర్గనైజేషన్ సభ్యులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి బత్తుల సురేష్ మాట్లాడుతూ పట్టణంలోని బృందావన కాలనీకి చెందిన తన్నీరు ఆంజనేయులు వృత్తిరీత్యా తాపీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆర్గనైజేషన్ గౌరవాధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎటువంటి పని చేసుకోలేని క్షతగాత్రుడికి దాతలు స్పందించి ఆర్థికంగా సహాయం అందించి ఆదుకోవాలని కోరారు. అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి, సువర్ణ రాజు, విన్నకోట శ్రీనివాసరావు, రాబర్ట్ వెస్లీ, బండి శ్రీనివాసరావు, బుర్ర సురేష్, చెల్లి అశోక్, రాజా రమేష్ పాల్గొన్నారు.

పత్తి ధర పతనం

రైతు ఇంట్లో ఉన్న పత్తి మండి

- తగ్గిన దిగుబడి
- గిట్టుబాటు ధరలు లేని వైనం
- నష్టాల బాటలో రైతులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పత్తి ధర ఆశాజనకంగా ఉండటంతో గత ఖరీఫ్‌లో రైతులు పత్తి పంట సాగుచేశారు. గిట్టుబాటు ధర వస్తుందని ఆశించారు. పెద్దఎత్తున సాగు చేశారు. అకాల వర్షంతో రైతుల ఆశలు ఆవిరయ్యాయి. దిగుబడి పడిపోయింది. ధరలు సైతం పతనమయ్యాయి. దీంతో రైతులకు నష్టాలు తప్పడం లేదు.

యర్రగొండపాలెం నియోజకవర్గంలోని పుల్లలచెరువు, త్రిపురాంతకం, యర్రగొండపాలెం, పెద్దదోర్నాల, పెద్దారవీడు మండలాల్లో 12,300 ఎకరాల్లో పత్తి సాగు చేశారు. గత ఏడాది పత్తి క్వింటా ధర రూ. 7,800 పలికింది. దీంతో రైతులు ఆశించిన ధర పలుకుతుందని ఆశతో ముందస్తు అదునులో పత్తి పంటను సాగు చేశారు. అకాల వర్షాలతో పంట నాశనమైంది. రైతులు తీవ్రంగా నష్టపోయారు.

ధర పతనంతో కష్టాలు..

గత ఏడాది కింట్వాపత్తి రూ. 7800 పలికింది. తర్వాత అమాంతంగా పడిపోయింది. తుఫాను కారణంగా పత్తి రంగు మారిందని, తేమ శాతం పెరిగిందని వ్యాపారులుకొనుగోలు చేయడానికి ముందుకు రావడం లేదు. ప్రస్తుతం గ్రామాల్లో క్వింటా పత్తిని రూ. 5,800 నుంచి రూ. 6,000 కొనుగోలు చేస్తున్నారు. ఇదే ధరలు కొనసాగితే పెట్టుబడులు కూడా రావని రైతులు ఆందోళన చెందుతున్నారు.

పత్తి రైతులను ఆదుకోవాలి

బొడ్డు ఆంజనేయరెడ్డి, రైతు, మురారిపల్లి

నాలుగు ఎకరాల్లో పత్తి పంట సాగు చేశా. ఎకరాకు రూ.40 వేల పెట్టుబడి పెట్టా. ఎకరాకు ఐదు క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. పెట్టిన పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదు. ప్రస్తుతం ధరలకు పత్తిని విక్రయించుకుంటే తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోంది. గత్యంతరం లేక రబీ పెట్టుబడుల కోసం వచ్చిన ధరకే విక్రయిస్తున్నాము. పత్తి రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి.

దిగుబడి తగ్గింది

పాశం వెంకటేశ్వర్లు

కుందంపల్లి, పుల్లలచెరువు మండలం

పది ఎకరాల్లో పత్తి పంట సాగు చేశా. ఇప్పటి వరకు ఎకరాకు నాలుగు క్వింటాళ్లు దిగుబడి వచ్చింది. మరొక క్వింటా వచ్చే అవకాశం ఉంది. విత్తనాలు, ట్రాక్టరు వ్యవసాయం, పడి విత్తనాలు, కూలీ కలిపి రూ.6 వేలు, వ్యవసాయానికి రూ.8 వేలు, ఎరువులు, పురుగు మందులు రూ.16 వేలు, పత్తి తీసినందుకు కూలీ రూ.6 వేల వంతున పెట్టుబడి పెట్టా.మార్కెట్లో పత్తికి గిట్టుబాటు ధర దక్కడం లేదు. క్వింటా పత్తి మధ్యవ్యక్తుల ద్వారా రూ.5,800 విక్రయించా. ఎకరాకు రూ.22 వేల వరకు నష్టం వచ్చింది. మూడేళ్ల నుంచి గులాబీ రంగు పురుగు ప్రభావంతో క్రమేణా సాగు విస్తీర్ణం తగ్గించారు. గతంలో ఎకరాకు 15 క్వింటాళ్ల దిగుబడి వచ్చేది. గత నాలుగేళ్ల నుంచి ఎకరాకు 8 క్వింటాళ్లకు మించి దిగుబడి రావడం లేదు. ఎక్కువ మంది రైతులకు 5 లేదా 6 క్వింటాళ్ల దిగుబడి వస్తోంది. పెరిగిన ఖర్చులతో ఎకరాకు రూ.60 వేల పెట్టుబడి అవుతోంది.

బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మంత్రి స్వామి

నిర్మాణ పనుల నాణ్యత విషయంలో రాజీపడొద్దు : మంత్రి

ప్రజాశక్తి-కొండపి

నిర్మాణ పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అధికారులకు సూచించారు. మండల పరిధిలోని వెన్నూరు వద్ద చేపట్టిన హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులను మంత్రి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పంచాయతీ రాజ్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో జరుగుతున్న చేపట్టిన పనుల పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని అధికారులకు సూచించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ 5 ఏళ్ల వైసిపి పాలనలో అభివృద్ధిని గాలి కొదిలేశారని విమర్శించారు. వైసిపి నేతలు దోచుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ప్రస్తుతం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నట్లు తెలిపారు. మంత్రి స్వామి వెంట వివిధ శాఖల అధికారులు, నాయకులు ఉన్నారు.

ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

మండల పరిధిలోని ఈదుమూడి గ్రామంలో 'మనం-మన ఊరు-మన ఈదుమూడి' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి కావూరి వాసు మాట్లాడుతూ వైద్య శిబిరంలో 126 మందికి బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేసినట్లు తెలిపారు. ప్రతినెలా మూడో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో జనరల్ మెడిసిన్ వైద్య విభాగం డాక్టర్ సౌమిత్ర పల్లవ్, కమిటీ సభ్యులు, ఉప్పల శ్రీనివాసులు, మేడ బ్రహ్మయ్య, ఉప్పల ప్రసాద్, ఉప్పల వెంకటరామయ్య, వీరాంజనేయులు, హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ షేక్ ఖాసిం సైదా, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎస్.నాగరాజు, ఎం.శ్యామ్ కుమార్,చిరంజీవి, గోపి పాల్గొన్నారు.

నగరాభివృద్ధికి ప్రణాళికలు

- వారానికో వార్డు కార్యక్రమంతో నగరమంతా శుభ్రం
- సంక్రాంతి నాటికి ఒంగోలుకు కొత్త శోభ
- ఒఎంసి కమిషనర్ డాక్టర్ కోడూరు వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి- ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగరాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ కోడూరు వెంకటేశ్వరరావు తెలిపారు. వచ్చే సంక్రాంతి పండుగ నాటికి ఒంగోలుకు కొత్తశోభ తీసుకొస్తామనితెలిపారు. తాగునీటి సరఫరా, పారిశుధ్యం మెరుగుదల, మౌలిక వసతుల కల్పన, నగర సుందరీకరణకు అవసరమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నగర ప్రజలు, ప్రజా ప్రతినిధుల సహకారంతో ఒంగోలు నగరాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తామన్నారు. ప్రజల వ్యక్తిగత అభివృద్ధితో పాటు ఊరు అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. నగర అభివృద్ధికి సంబంధించి పలు విషయాలను కమిషనర్‌తో ప్రజాశక్తి తో పంచుకున్నారు. అవన్నీ ఆయన మాటల్లోనే....

పోతురాజుకాలువ ఆధునీకరణకు ప్రాధాన్యత...

నగరంలోని పోతురాజు కాలువ ఆధునీకరణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. ముదునూరు, వర్ధమునీరు టౌన్ నుంచి బయటకు పోయేందుకు ఉన్న ప్రధాన వనరు కాబట్టి దీని అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నాం. రూ.200 కోట్లతో డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు తయారు చేశాం. స్థానిక ఎమ్మెల్యే సూచనల మేరకు పోతురాజుకాలువ అభివృద్ధికి ఇంకా ఏంచేస్తే బాగుంటదనే విషయంపై ఒఎంసి ఇంజినీర్లు, ఒక కార్పొరేటర్‌తో కలిపి కమిటీ వేశాం.

అభివృద్ధికి రూ.500కోట్లు అవసరం

ఒంగోలు నగరంలో మౌళిక వసతుల కల్పనకు రూ.500 కోట్లు నిధులు అవసరం. అందులో ప్రధానంగా పోతురాజు కాలువకే రూ.200 కోట్లు కావాలి. రోడ్లు, కాలువలు, ఇతర సదుపాయాల కోసం మొదటిగా సుమారు రూ.200 కోట్లుతో అంచనాలు తయారు చేశాం. ఆ ప్రతిపాదనలు ఎమ్మెల్యే జనార్ధన్‌రావు ద్వారా ప్రభుత్వానికి పంపాం. ఎన్ క్యాప్ నిధులు సుమారు రూ.4 కోట్లు మంజూరయ్యాయి. వాటిని ఎక్కడ ఖర్చు చేయాలనే విషయంపై డిపిఆర్ సిద్ధం చేసి ముందుకు పోతున్నాం. 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. జనరల్ ఫండ్‌లో వార్డుకో పనిని ప్రతిపాధించి పనులు చేపడుతున్నాం.

తాగునీటి సరఫరా మెరుగుదలకు చర్యలు

ఒంగోలు నగరంలో తాగునీటి సరఫరా మెరుగుదలకు చర్యలు తీసుకుంటున్నాం. నీటి సరఫరాలో సమయపాలన విషయంలో ఇప్పటికే ఓ కొలిక్కి వచ్చింది. అమృత్ 2.0 పథకం ద్వారా కొత్త పైప్‌లైన్లు, ఇఎల్‌ఎస్‌ఆర్‌లు, ఫిల్టర్‌బెడ్‌లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం రూ.363 కోట్లు మంజూరు చేసింది. ఇందులో 14 కొత్త ఓవర్ హెడ్ ట్యాంకులు, 3 కొత్త ఫిల్టర్‌బెడ్లు కట్టాలి. 10,500 కొత్త కులాయి కనెక్షన్లు ఇచ్చేలా ప్రణాళిక సిద్ధం చేశాం. అడిగిన వారికి కులాయి కలెక్షన్లు ఇస్తున్నాం. రూ.500 లోపు ఇంటిపన్ను ఉన్నా, బిపిఎల్ కార్డు ఉన్నా ఉచితంగానే కులాయి కనెక్షన్లు ఇస్తాం. కొత్త పైప్‌లైన్లు ఏర్పాటు చేస్తే ఇప్పుడున్న తాగునీటి వ్యవస్థలో మెరుగైన మార్పులు వస్తాయి.

స్పాట్ హోల్స్‌మీద దృష్టి పెట్టాం...

నగరంలో అక్కడక్కడ రోడ్లమీద గుంతలు ఉన్నాయి. ప్రజలు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఈసమస్య ఎక్కడెక్కడ ఉందనే విషయంపై సచివాలయాల వారీగా స్పాట్ హోల్స్ గుర్తించాం. రోడ్లు మీద గుంతలు పూడ్చేందుకు ప్రభుత్వం కూడా ఓ కార్యక్రమం ప్రకటించింది. దాన్ని అమలు చేస్తాం. పార్కులు, రోడ్ల డివైడర్లు మెరుగుపరుస్తున్నాం. జంక్షన్ల అభివృద్ధిపై దృష్టిపెట్టాం. డ్రెయినేజీలపై ఆక్రమణలు తొలగిస్తున్నాం. అక్రమ కట్టడాలు గుర్తించాం, చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం.

ముఖాముఖి

వారానికో వార్డు శుద్ది

పారిశుధ్యం, తాగునీటి వ్యవస్థను మెరుగు పరిచేందుకు, వార్డును శుభ్రం చేయించేందుకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టాం. వార్డుకో వారం అని ఆ క్యాక్రమానికి పేరు పెట్టాం. ఈ వారం రోజుల్లో మూడుసార్లు మున్సిపల్ టీంలు అక్కడ అందుబాటులో ఉంటుంది. అన్నిశాఖల అధికారులు అక్కడ ఉంటారు. వార్డుల్లో పిచ్చిమొక్కలు తొలగించడం, డ్రెయిన్ల శుభ్రత, డెబ్రిష్ పనులుచేస్తాం. వార్డులో ప్రజలకు ఎలాంటి వసతులు కావాలి, ప్రజా సమస్యలు ఏమి ఉన్నాయి అనే విషయాలను గుర్తిస్తాం. వారానికో వార్డు శుభ్రపడాలి. మరో రెండునెలల కార్యక్రమం ఇది. అందుకే సంక్రాతి నాటికి ఒంగోలుకు కొత్త శోభ వస్తుంది అని చెబుతున్నాం. వీధిలైట్ల సమస్య ఏదైనా ఉంటే టీం ఒక్క రోజుల్లోనే పరిష్కరించేలా ఏర్పాట్లు చేశాం. నగర బ్యూటిఫికేషన్ కోసం చర్యలు తీసుకుంటున్నాం.

మాస్టర్‌ప్లాన్ అప్‌డేట్ చేస్తున్నాం...

నగరంలో ఈ పాటికే అందుబాటులో ఉన్న మాస్టర్‌ప్లాన్‌ను అప్‌డేట్ చేస్తున్నాం. 2025 నాటికి కొత్త మాస్టర్‌ప్లాన్‌ను ప్రజల ముందు ఉంచుతాం. వారి సలహాలు, సూచనల తరువాత కొత్త మాస్టర్ ప్లాన్ అందుబాటులో వస్తుంది. కేంద్ర ప్రభుత్వం 'నక్ష' అనే కార్యక్రమం కింద రాష్ట్రంలో 8 మున్సిపాటీలను ఎంపిక చేసింది. అందులో ఒంగోలు కూడా ఎంపికైంది. దీని కింద నగరంలోని ప్రతి ఇంటిని రీసర్వే చేస్తాం. నగరంలో ప్రతి ఇంటికి హక్కు పత్రాలు ఇస్తాం. ఇందుకోసం ప్రభుత్వం రూ.40కోట్లు నిధులు ఇవ్వనుంది. నగరాల సమగ్ర సర్వే 100 ఏళ్ల కిందట జరిగింది. ఇప్పుడు మళ్లీ రీ సర్వే చేయనున్నాం.

అందరి సహకారంతో...

ఒంగోలు నగరంలోని ప్రజలు, ప్రజా ప్రతినిధుల అందరి సహకారంతో నగరాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తాం. సుందరంగా తీర్చిదిద్దుతాం. ఇందుకోసం ఎప్పటికప్పుడు స్థానిక ఎమ్మెల్యేతో సంప్రదింపులు చేస్తున్నాం. మేయర్, కార్పొరేటర్ల సూచనలు తీసుకుంటున్నాం. ఇతర పార్టీల సలహాలు, సూచనలు స్వీకరిస్తాం. ప్రజల భాగ స్వామ్యంతో ఒంగోలు నగరాన్ని అభివృద్ధిలో ముందంజలో ఉంచుతాం.